


Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 223 | బుధవారం 04 ఫిబ్రవరి 2026 | పేజీలు : 9 | వెల రూ.6.50
irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత...

- 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్
- బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు వేటు వేసిన ఇన్‌ఛార్జి స్పీకర్
- ఛైర్ వైపు కాగితాలు విసిరి, సభకు అంతరాయం కలిగించారని ఆగ్రహం
- చైనా సరిహద్దు వివాదంపై చర్చకు పట్టుబట్టిన రాహుల్ గాంధీ
- మాజీ ఆర్మీ చీఫ్ నరవణే పుస్తక ప్రస్తావనపై సభలో వాగ్వాదం



న్యూఢిల్లీ– సూర్య వాస్తవం

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సభలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి, నిరసన పేరుతో కాగితాలను చింపి స్పీకర్ ఛైర్ వైపు విసిరారన్న కారణంతో

- మిగతా 2లో..

# సహనమే భారత్‌ను గెలిపించింది

- అమెరికాతో ట్రేడ్ డీల్ పై స్పందించిన ప్రధానిమోదీ
- ఎన్ని విమర్శలు వచ్చినా సహనంతో ఉన్నామని వెల్లడి
- వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇదే నిదర్శనమని వ్యాఖ్య

న్యూఢిల్లీ– సూర్య వాస్తవం

విదేశాలతో వాణిజ్య చర్చలకు సంబంధించి ప్రభుత్వం స్థిరమైన వైఖరితో ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అమెరికాతో చారిత్రాత్మక ట్రేడ్ డీల్ కుదిరిన సందర్భంగా ఎన్డీయే కూటమి సమావేశంలో మోదీ మాట్లాడారు. అమెరికా



అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై టారిఫ్ లు విధించడంపై ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. సుంకాల విషయంలో తమ ప్రభుత్వాన్ని విమర్శలు

- మిగతా 2లో..



## నరేంద్ర మోదీపై ట్రంప్ ఒత్తిడి ఉంది

- వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ
- వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో రాజీపడ్డారన్న రాహుల్ గాంధీ
- నెలలుగా నిలిచిపోయిన ఒప్పందం అకస్మాత్తుగా ఎలా ఖరారైందని ప్రశ్న
- అంతా అయ్యాక ప్రతిష్ఠ మసకబారుతుందేమోనని మోదీ ఆందోళన చెందుతున్నారన్న రాహుల్

# ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ

- రాష్ట్రాన్ని అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు
- లంబసింగిలో పీపీపీ విధానంలో కుంకుమపువ్వు సాగుకు ప్రణాళిక
- ఆక్వా సాగు వివరాల నమోదు తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం
- రైతుల కోసం డిజి రైతు బజార్, కిసాన్ డ్రోన్ యాప్‌ల ప్రారంభం

అమరావతి– సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, ఏలూరు జిల్లాలో సుమారు



500 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ స్థాయిలో 'కోకో సిటీ' ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై సచివాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కోకో సిటీలో సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి అన్ని ప్రక్రియలు ఒకేచోట ఉండేలా, ప్రపంచస్థాయి ప్రమాణాలతో దీనిని అభివృద్ధి చేయాలని ఆయన స్పష్టం చేశారు. దీనితో పాటు మామిడి, జీడిమామిడి,

- మిగతా 2లో..



## ఎస్ఎఫ్‌డీఆర్ పరీక్ష విజయవంతం...

- భారత రక్షణ రంగంలో కీలక ముందడుగు
- ఎస్ఎఫ్‌డీఆర్ టెక్నాలజీని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీవో
- ఒడిశాలోని చాందీపూర్ తీరంలో జరిగిన ప్రయోగం
- సుదూర గగనతల క్షిపణుల అభివృద్ధికి మార్గం సుగమం
- ఈ టెక్నాలజీతో భారత్‌కు పెరగనున్న వ్యూహాత్మక బలం

అమరావతి– సూర్య వాస్తవం

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) మరో కీలక విజయాన్ని అందుకుంది. సాలిడ్ ఫ్యూయల్ డక్టెడ్ రామ్‌జెట్ (ఎస్ఎఫ్‌డీఆర్) టెక్నాలజీని ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటీఆర్) నుంచి విజయవంతంగా ప్రదర్శించింది.

- మిగతా 2లో..



## శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి ..

- విచారణ కమిషన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ కీలక నిర్ణయం
- సిట్ నివేదిక, ఛార్జ్‌షీట్‌లో తేడాలు ఉన్నట్టు గుర్తింపు
- అసలు వాస్తవాలు తేల్చి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం

2లో

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 'ఏకగ్రీవ' బోణీ..

హైదరాబాద్ – సూర్య వాస్తవం

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన వేళ, అధికార కాంగ్రెస్ పార్టీ అప్పుడే తన ఖాతాను తెరిచింది. రాష్ట్రంలోని మూడు కీలక ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే మార్గం సుగమమైంది. మెదక్ మున్సిపాలిటీతో పాటు రామగుండం, పాలమూరు (మహబూబ్‌నగర్) కార్పొరేషన్లలో కాంగ్రెస్ బోణీ కొట్టింది. మెదక్ మున్సిపాలిటీలోని 32వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గోదల మానస సాయిరాం ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. విశేషమేమిటంటే, ఆమె గత ఎన్నికల్లోనూ ఇదే వార్డు నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరుసగా రెండుసార్లు ఇలా ఎన్నిక కావడం ఇక్కడ



చర్చనీయాంశంగా మారింది. ప్రత్యర్థులుగా ఉన్న అత్త లక్ష్మి, బీఆర్ఎస్ అభ్యర్థి జ్యోతి తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో మానస విజయం ఖాయమైంది.

పెద్దపల్లి జిల్లా రామగుండం నగరపాలక సంస్థ 1వ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మడిపల్లి విజయ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. అయితే, ఇక్కడ రాజకీయ రచ్చ మొదలైంది. కాంగ్రెస్ నాయకులు తమను బెదిరించి నామినేషన్లు

- మిగతా 2లో..



## ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్...

- నేడు కేంద్రమంత్రులతో వరుస సమావేశాలు
- రాష్ట్ర అభివృద్ధి, నిధుల సమీకరణే ప్రధాన అజెండా
- అమరావతి, విభజన హామీలపై చర్చించే అవకాశం
- ఐటీ, విద్యా రంగాల విస్తరణపై ప్రత్యేక దృష్టి

అమరావతి – సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ ఎంపీలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత...

(మొదటి పేజీ తరువాయి)

8 మంది కాంగ్రెస్ ఎంపీలను లోక్‌సభ నుంచి సస్పెండ్ చేశారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని స్పీకర్ ప్యానెల్ ఆఫ్ చైర్ పర్సన్స్ లో ఒకరైన దిలీప్ సైకియా (ప్యానెల్ స్పీకర్) ప్రకటించారు. సస్పెన్షన్ వేటు పడిన వారిలో అమరీందర్ సింగ్ రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గురుజీత్ సింగ్ ఆజులా, హిబి ఈడెన్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ యాదవరావు పడోలే, ఎస్.వెంకటేశన్, డీన్ కురియకోస్ ఉన్నారు. “ప్రతిపక్షాలకు తమ గళం వినిపించే హక్కు ఉంది, కానీ నిరసన పేరుతో సభను పూర్తిగా స్తంభింపజేయడం, ప్రొసీడింగ్స్ జరగకుండా అడ్డుకోవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం” అని దిలీప్ సైకియా వ్యాఖ్యానించారు. అంతకుముందు, సరిహద్దుల్లో చైనా ఆక్రమణల అంశంపై చర్చించాలంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన పుస్తకానికి సంబంధించిన ఓ మ్యాగజైన్ కథనాన్ని రాహుల్ ప్రస్తావించారు. అయితే, ధృవీకరించని వార్తా కథనాలను సభలో చదవకూడదని ప్యానెల్ స్పీకర్ సైకియా అభ్యంతరం తెలపడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రాహుల్ స్పందిస్తూ.. “మాట్లాడటానికి నాకు ఎవరి అనుమతి అవసరం లేదు. నేను ప్రతిపక్ష నాయకుడిని.. నాకు పర్మిషన్ అనే పదం వాడటం సరికాదు” అని మండిపడ్డారు.

తూర్పు లడఖ్‌లో ఘర్షణల వల్ల భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారని, దీనిపై ప్రధాని స్పందన ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. ఈ సమయంలోనే అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. విపక్ష సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గందరగోళం మధ్యే సస్పెన్షన్ తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. టీడీపీ ఎంపీ జి.ఎం. హరీశ్ బాలయోగి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ, సభలో నిరసనల హోరు తగ్గకపోవడంతో ప్రసంగం కొనసాగలేదు.

# సహనమే భారత్‌ను గెలిపించింది

(మొదటి పేజీ తరువాయి)

చుట్టుముట్టాయని గుర్తుచేసుకున్నారు. అయితే, ప్రభుత్వం మాత్రం సహనంతో వేచి ఉందని, దాని ఫలితం ఈ రోజు అందరూ చూస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా కుదిరిన ట్రేడ్ డీల్ తో అనుకూల ఆర్థిక వాతావరణం నెలకొందన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# నరేంద్ర మోదీపై ట్రంప్ ఒత్తిడి ఉంది

**- వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ**
**- వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో రాజీపడ్డారన్న రాహుల్ గాంధీ**
**- నెలలుగా నిలిచిపోయిన ఒప్పందం అకస్మాత్తుగా ఎలా ఖరారైందని ప్రశ్న**
**- అంతా అయ్యాక ప్రతిష్ఠ మసకబారుతుందేమోనని మోదీ ఆందోళన చెందుతున్నారన్న రాహుల్**

న్యూఢిల్లీ– సూర్య వాస్తవం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. దేశాన్ని ట్రంప్‌కు తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. వాణిజ్య ఒప్పందం విషయంలో అమెరికాతో రాజీపడ్డారని అన్నారు. ఆయన పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడుతూ, ట్రంప్ ఒత్తిడి కారణంగా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశారని, అంతా అయ్యాక ఇప్పుడు తన ప్రతిష్ఠ మసకబారుతుందేమోనని మోదీ ఆందోళన చెందుతున్నారని అన్నారు. కొన్ని నెలలుగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందంపై నిన్న రాత్రి సంతకం చేశారని, అకస్మాత్తుగా ఇది ఎలా ఖరారైందని ఆయన ప్రశ్నించారు. ఆయనపై తీవ్ర ఒత్తిడి ఉండటం వల్లే ఒప్పందం కుదిరిందని అన్నారు. ఎప్ స్టీన్ ఫైల్స్, అమెరికాలో వ్యాపారవేత్త అదానీపై కేసు వంటి వ్యవహారాలు దీనికి కారణమని ఆరోపించారు. ఎప్ స్టీన్ ఫైళ్లలో బయటికి రాని విషయాలు ఇంకా ఎన్నో ఉన్నాయని అన్నారు. రైతుల కష్టాన్ని, దేశాన్ని అమ్మేశారని మండిపడ్డారు. అంతకుముందు భారత ఆర్మీ మాజీ చీఫ్ నరవణే రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్‌సభలో రెండో రోజూ గందరగోళం కొనసాగింది. ప్రభుత్వం తనను సభలో మాట్లాడనివ్వలేదని రాహుల్ ఆరోపించారు. చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ఒక ప్రతిపక్ష నేతకు అనుమతి ఇవ్వలేదని మండిపడ్డారు.

# శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి ..

**- విచారణ కమిషన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్**
**- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ కీలక నిర్ణయం**
**- సిట్ నివేదిక, ఛార్జ్‌షీట్‌లో తేడాలు ఉన్నట్టు గుర్తింపు**
**- అసలు వాస్తవాలు తేల్చి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం**

తిరుమల– సూర్య వాస్తవం

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి, అసలు వాస్తవాలను వెలికితీసేందుకు ప్రత్యేక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంగళవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ సమర్పించిన నివేదిక, కోర్టులో దాఖలు చేసిన ఛార్జ్‌షీట్, ప్రభుత్వానికి అందిన సమాచారం మధ్య తీవ్రమైన తేడాలు ఉన్నట్టు కేబినెట్ గుర్తించింది. సిట్ విచారణలో వెలుగు చూసిన కొన్ని కీలక అంశాలను ఛార్జ్‌షీట్‌లో ఎందుకు చేర్చలేదనే విషయంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ మూడు అంశాల మధ్య ఉన్న వ్యత్యాసాలను పరిశీలించి, అసలు సూత్రధారులను, వాస్తవాలను నిగ్గు తేల్చేందుకే విచారణ కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కమిషన్ ద్వారా తిరుమల లడ్డూ పవిత్రతపై భక్తుల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. విచారణ కమిషన్ నివేదిక అందిన తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని కేబినెట్ తెలిపింది.

# ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ

(మొదటి పేజీ తరువాయి)

కొబ్బరి తోటల్లో కోకోను అంతర పంటగా సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.

**ప్రకృతి వ్యవసాయ హబ్‌గా ఏపీ**

రాష్ట్రాన్ని దేశంలోనే అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేసేందుకు ముందుకొచ్చారని, ఈ స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. 2030-31 నాటికి 40 లక్షల మంది రైతులను భాగస్వాములను చేస్తూ, సాగు విస్తీర్ణాన్ని 50 లక్షల ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు. రసాయన ఎరువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించడం ద్వారా రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గి, వారి ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందని వివరించారు. ప్రకృతి సాగు ఉత్పత్తుల నాణ్యతను ధ్రువీకరించేందుకు సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సదుపాయాలను ఏప్రిల్ నాటికి సిద్ధం చేయాలన్నారు. సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.

**పంటల వైవిధ్యంపై ప్రత్యేక దృష్టి**

సంప్రదాయ పంటలతో పాటు, వాణిజ్యపరంగా లాభదాయకమైన పంటల సాగును ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఇందులో భాగంగా, లంబసింగి ప్రాంతంలో స్థానిక గిరిజనుల భాగస్వామ్యంతో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో కుంకుమపువ్వు సాగు చేపట్టే సంస్థలకు అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. అరటి ఉత్పత్తిలో దేశంలో రెండో స్థానంలో ఉన్నా, ఎగుమతుల్లో వెనుకబడ్డామని, ఇకపై ఎగుమతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

**అనుబంధ రంగాలకు చేయూత**

వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన ఆక్వా, పౌల్ట్రీ పరిశ్రమల బలోపేతానికి కూడా ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. ఆక్వా రైతులు తమ సాగు వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకునే విధానాన్ని అమలు చేయాలన్నారు. పౌల్ట్రీ రంగానికి ఊతమిచ్చేలా, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీలకు కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టులను నేరుగా రైతులకే అప్పగించాలని నిర్దేశించారు.

**టెక్నాలజీ వినియోగం, మార్కెటింగ్**

ఎల్‌నినో వంటి వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఏఐ ఆధారిత క్రాప్ అడ్వయిజరీ ‘భారత్ విస్తార్’ వంటి టెక్నాలజీలను వినియోగించుకోవాలని సీఎం సూచించారు. విజయవాడలో పీపీపీ విధానంలో ఫ్లవర్ మార్కెట్ నిర్మాణానికి అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా ‘డిజి రైతు బజార్’, ‘ఏపీఏఐఎంఎస్’, ‘కిసాన్ డ్రోన్’ యాప్‌లను సీఎం ఆవిష్కరించారు. వీటి ద్వారా రైతులు కూరగాయలు ఆన్‌లైన్‌లో అమ్మడం, వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు అద్దెకు తీసుకోవడం వంటి సేవలు పొందవచ్చని అధికారులు వివరించారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్‌డీఆర్ పరీక్ష విజయవంతం...

(మొదటి పేజీ తరువాయి)

ఈ పరీక్షతో సుదూర గగనతల క్షిపణుల (ఎయిర్-టు-ఎయిర్ మిసైల్స్) తయారీలో భారత్ స్వయంసమృద్ధి దిశగా మరో ముందడుగు వేసినట్లయింది. మంగళవారం ఉదయం 10:45 గంటల సమయంలో ఈ పరీక్షను నిర్వహించారు. ముందుగా గ్రౌండ్ బూస్టర్ సాయంతో క్షిపణి వ్యవస్థను నిర్దేశిత వేగానికి చేర్చారు. ఆ తర్వాత, నాజిల్-లెస్ బూస్టర్, రామ్‌జెట్ మోటార్ వంటి అన్ని ఉప వ్యవస్థలు ప్రణాళిక ప్రకారం అత్యంత కచ్చితత్వంతో పనిచేశాయి. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఐటీఆర్‌లో ఏర్పాటు చేసిన ట్రాకింగ్ వ్యవస్థల ద్వారా నమోదు చేసి, ధృవీకరించారు. ఈ అత్యాధునిక టెక్నాలజీ విజయవంతం కావడంతో భారత్‌కు గగనతలంలో గణనీయమైన వ్యూహాత్మక ప్రయోజనం లభించనుంది. శత్రు విమానాలను చాలా దూరం నుంచే అడ్డుకునే సామర్థ్యం భారత వాయుసేనకు అందుబాటులోకి వస్తుంది. దీంతో ఈ పరిజ్ఞానం కలిగిన కొద్ది దేశాల సరసన భారత్ చేరింది. డీఆర్‌డీవోకు చెందిన డీఆర్‌డీఎల్, హెచ్‌ఈఎంఆర్‌ఎల్, ఆర్‌సీఐ వంటి ప్రయోగశాలలు సంయుక్తంగా ఈ పరీక్షను నిర్వహించాయి. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను, సంబంధిత పరిశ్రమలను అభినందించారు. ఇది భారత రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ‘ఏకగ్రీవ’ బోణీ..

(మొదటి పేజీ తరువాయి)

విత్ డ్రా చేయించారని బీజేపీ అభ్యర్థి రీమా బిశ్వాస్ ఆరోపించారు. తన భర్తపై తప్పుడు కేసులు పెడతామని పోలీసులు బెదిరించారని ఆమె అదనపు డీసీపీకి ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టించింది. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ 58వ డివిజన్ (రాజేంద్రనగర్) నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రమాదేవి ఎన్నిక లాంఛనమైంది. బీజేపీ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవడంతో ఇక్కడ కూడా హస్తం పార్టీ జెండా ఎగిరింది.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందం.. వ్యవసాయ ఉత్పత్తులపై కేంద్రం క్లారిటీ

**రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ లేదన్న కేంద్ర ప్రభుత్వం**

న్యూఢిల్లీ– సూర్య వాస్తవం

అమెరికాతో వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో, రైతుల ప్రయోజనం అంశంపై భారత ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం జరిగిందని, అమెరికా ఉత్పత్తులను భారీగా కొనేందుకు భారత్ కట్టుబడి ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ పోస్టు నేపథ్యంలో విపక్షాల నుంచి విమర్శలు వచ్చాయి. దీంతో కేంద్రం స్పందించింది. అమెరికా మన దేశానికి ఎగుమతి చేసే వ్యవసాయ, పాడి ఉత్పత్తులపై సుంకాలను తగ్గించేందుకు మొదటి నుంచి అంగీకరించడం లేదని స్పష్టం చేసింది. వాణిజ్య ఒప్పందం నేపథ్యంలోనూ అదే విషయాన్ని స్పష్టం చేశామని పేర్కొంది. వెనెజువెలా చమురు కొనుగోలు అంశం పరిశీలలో ఉందని తెలిపింది. ఆంక్షలు అమల్లో ఉన్నప్పుడు మనం వెనెజువెలా నుంచి చమురు కొనుగోలు చేయలేదని, ఇప్పుడు వాటిని ఎత్తివేశారని పేర్కొన్నారు. చమురు కొనుగోలు చేస్తామన్నారు. అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులు చాలా తక్కువకు వస్తాయి. వాటిపై సుంకాలు తగ్గిస్తే మన దేశంలో రైతులపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇంతకాలం వాణిజ్య చర్చల ప్రతిష్ఠంభనకు ఇది ప్రధాన కారణం. మన రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి వాణిజ్యం ఒప్పందం కోసం కేంద్రం ఆసక్తి చూపలేదు. ఇప్పుడు వాణిజ్య ఒప్పందం కుదరడంతో వస్తున్న విమర్శలకు కేంద్రం స్పష్టతనిచ్చింది.

# ఢిల్లీ చేరుకున్న నారా లోకేశ్...

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ ఎంపీలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కాగా,రాష్ట్రానికి సంబంధించిన కీలక అభివృద్ధి పనులపై చర్చించేందుకు, నిధులు రాబట్టేందుకు లోకేశ్ రేపు (ఫిబ్రవరి 4) కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశం కానున్నారు. ఈ రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్న లోకేశ్, బుధవారం పార్లమెంట్ భవనంలో పలువురు కేంద్ర మంత్రులతో కీలక భేటీలు జరపనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలో ఐటీ రంగం విస్తరణ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటు, విద్యారంగ సంస్కరణలు వంటి అంశాలపై చర్చించనున్నారు. వీటితో పాటు ఏపీ విభజన చట్టంలోని హామీల అమలు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, కొత్త ప్రాజెక్టుల మంజూరు వంటి విషయాలపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపనున్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయించిన రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల మంత్రులతో లోకేశ్ చర్చించనున్నారు. అలాగే, రాష్ట్రంలో పురోగతిలో ఉన్న రూ.92,649 కోట్ల పనుల వివరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై హై-స్పీడ్ రైల్వే కారిడార్ల అంశంపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమయ్యే అవకాశం కూడా ఉంది. కీలక సమావేశాల అనంతరం బుధవారం రాత్రికి ఆయన తిరిగి ఉండవల్లిలోని నివాసానికి చేరుకోనున్నారు.

# అమెరికాతో ట్రేడ్ డీల్ ఏపీ ఆక్వా రంగానికి ఒక వరం

**- మంత్రి అచ్చెన్నాయుడు**

అమరావతి– సూర్య వాస్తవం

భారత ఉత్పత్తులపై అమెరికా ప్రభుత్వం టారిఫ్‌లను తగ్గించడాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వాగతించారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులకు, ముఖ్యంగా ఆక్వాకల్చర్ రంగానికి గణనీయమైన ఊరటనిస్తుందని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కింద టారిఫ్‌ను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం, ఆక్వా రంగంలో అగ్రగామిగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ఒక వరం లాంటిదని ఆయన అభివర్ణించారు. దీనివల్ల రాష్ట్రంలోని రైతులు, మత్స్యకారులకు ఆదాయ స్థిరత్వం పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గతంలో అధిక టారిఫ్‌ల కారణంగా తగ్గిన ఎగుమతులు మళ్లీ పుంజుకుంటాయని, అమెరికా మార్కెట్లో భారత ఉత్పత్తుల పోటీతత్వం పెరుగుతుందని అచ్చెన్నాయుడు అన్నారు. గతంలో విధించిన 25 శాతం టారిఫ్‌కు అదనంగా ప్రతీకార సుంకాలు విధించడంతో మొత్తం భారం 50 నుంచి 58 శాతానికి చేరింది. దీని ఫలితంగా, 2025 ఏప్రిల్-నవంబర్ మధ్య కాలంలో అమెరికాకు మన దేశ సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు పరిమాణంలో సుమారు 15 శాతం తగ్గి 2.01 లక్షల టన్నులకు, విలువలో 6.3 శాతం తగ్గి 1.72 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ముఖ్యంగా, ప్రధాన ఎగుమతి అయిన రొయ్యలపై ఈ ప్రభావం తీవ్రంగా పడింది. తాజా టారిఫ్ తగ్గింపుతో అమెరికా మార్కెట్లో భారత సముద్ర ఉత్పత్తుల పోటీతత్వం గణనీయంగా మెరుగుపడుతుందని, నిలిచిపోయిన ఎగుమతి ఆర్డర్లు తిరిగి ప్రారంభమవుతాయని అచ్చెన్నాయుడు వివరించారు. రాబోయే నెలల్లో అమెరికాకు సీఫుడ్ ఎగుమతులు 10 నుంచి 15 శాతం పెరిగే అవకాశం ఉందని, 2025-26 ద్వితీయార్థంలో ఎగుమతులు మునుపటి స్థాయికి చేరుకోవచ్చని ఆయన అంచనా వేశారు. ఈ పరిణామంతో సీఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో లాభాల మార్జిన్లు కూడా మెరుగుపడతాయని తెలిపారు. అధిక టారిఫ్ సమయంలో 5-5.5 శాతానికి పడిపోయిన ప్రాసెసర్ల మార్జిన్లు, ఇప్పుడు తిరిగి 7-8 శాతం స్థాయికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అమెరికా మార్కెట్ పునరుద్ధరణతో పాటు, యూరోపియన్ యూనియన్, చైనా, వియత్నాం, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి ఇతర మార్కెట్లకు కూడా ఎగుమతులు నిలకడగా కొనసాగుతున్నాయని అచ్చెన్నాయుడు తెలిపారు. కేంద్ర బడ్జెట్ 2026లో సీఫుడ్ ప్రాసెసింగ్‌కు అవసరమైన ఇన్‌పుట్‌లపై అందించిన సుంకాల రాయితీలు ఈ రంగానికి అదనపు బలంగా నిలుస్తాయని ఆయన గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా 2025-26లో మొత్తం సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు 14-15 లక్షల టన్నులకు చేరుకోవచ్చని మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంపెడా) అంచనాలను ఆయన ప్రస్తావించారు. ఈ టారిఫ్ తగ్గింపు దేశంలోనే సీఫుడ్ ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో మేలు చేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.

# సంపాదకీయం



## బంగారం, వెండి ధరలు
## ఎందుకు తగ్గుతున్నాయి? ఎందుకు పెరుగుతున్నాయి..?




బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న తరువాత ఒక్కసారిగా పతనం మొదలైంది. ఆ పతనం ఇంకా కొనసాగుతోంది.ప్రపంచ సంక్షోభం కారణంగా గత సంవత్సరం రికార్డు స్థాయిలను తాకినప్పటికీ, గత మూడు, నాలుగు రోజులుగా బంగారం, వెండి ధరలు గణనీయంగా తగ్గాయి. తత్ఫలితంగా, ఈ తగ్గుదల సమయంలో బంగారం, వెండిని కొనడం మంచిదేనా లేదా ధరలు మరింత తగ్గే వరకు వేచి ఉండటం మంచిదా అని పెట్టుబడి దారులు ఆలోచిస్తున్నారు.

నిజానికి, ఈ వారం రికార్డు గరిష్టాలను చేరుకున్న తర్వాత బులియన్ మార్కెట్లో గణనీయమైన తగ్గుదల డాలర్ బలోపేతం కావడం, అమెరికా ద్రవ్య విధానంపై పెరుగుతున్న అంచనాల కారణంగా నమ్ముతారు. అంతర్జాతీయంగా ఏర్పడిన అస్థిర పరిస్థితుల మధ్య బంగారంలో పెట్టుబడి పెట్టడం సురక్షితంగా భావించడంతో జనవరిలో పుత్తడి ధరలు కొత్త రికార్డులను తాకాయి.అయితే, యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చీఫ్‌గా సెంట్రల్ బ్యాంక్ మాజీ గవర్నర్ కెవిన్ వార్ష్ పేరు ప్రతిపాదించిన తరువాత మార్కెట్లలో లోహాల ధరలు శుక్రవారం పతనం కావడం ప్రారంభమైంది.వార్ష్ పేరును ఫైనాన్షియల్ మార్కెట్లు స్వాగతించాయి. శుక్రవారం అనేక దేశాల కరెన్సీలతో పోల్చినప్పుడు డాలర్ విలువ 1 శాతం పెరిగింది.డాలర్ పుంజుకోవడంతో, 1983 తర్వాత బంగారం ధరల్లో ఒకే రోజు ఈ స్థాయిలో భారీ పతనం నమోదైంది. బంగారం ధర 9 శాతం, వెండి ధర 27శాతం పడిపోయింది.బంగారం, వెండి ధరలు తగ్గడానికి ప్రధాన కారణం ట్రంప్ పరిపాలన అమెరికా ఫెడరల్ రిజర్వ్ అధిపతిగా కెవిన్ వార్ష్‌ను నామినేట్ చేస్తుందనే ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఇది వడ్డీ రేటు తగ్గింపు అంచనాలను పెంచింది, ఇది డాలర్, విలువైన లోహాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపింది. ఇంకా, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, దీర్ఘకాలిక విధాన సంకేతాలు కూడా మార్కెట్‌ను ప్రభావితం చేశాయి.దేశీయంగా, బడ్జెట్ 2026లో బంగారం, వెండికి సంబంధించి ఎటువంటి ప్రధాన ప్రకటనలు లేవు. దేశీయంగా గట్టి మద్దతు ఇచ్చే ప్రకటలు కూడా లేకపోవడం కూడా మరో కారణం. మార్కెట్లు ఇప్పుడు రాబోయే ఆర్బీఐనిర్ణయాలు, యూఎస్ ఉపాధి డేటా, పిఎంఐ డేటాపై దృష్టి సారించాయి, ఇవి ధరలు స్థిరీకరిస్తాయా లేదా మరింత అస్థిరతను చూస్తాయా అని నిర్ణయిస్తాయి.ప్రస్తుతానికి బంగారం, వెండి ధరల్లో అనిశ్చితి కొనసాగుతుందని నిపుణులు భావిస్తున్నారు. మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీనియర్ విశ్లేషకుడు మానవ్ మోడీ ప్రకారం, రాబోయే కాలంలో ఈ లోహాల ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతూనే ఉండవచ్చు, కాబట్టి పెట్టుబడిదారులు జాగ్రత్తగా ముందుకు సాగాలి. ఇంతలో, ఆదివారం వరుసగా రెండో రోజు కూడా తగ్గుదల కొనసాగింది, ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో వెండి ధరలు కిలోగ్రాముకు తొమ్మిది శాతం తగ్గి ?2.65 లక్షలకు చేరుకోగా, బంగారం మూడు శాతం తగ్గి 10 గ్రాములకు ?1.47 లక్షలకు చేరుకుంది.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఓఎంచీ)లో మార్చి నెలలో డెలివరీ చేయాల్సిన వెండి ధర లో సర్క్యూట్‌ను తాకింది. ఏఓ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇఃఉ-కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ ప్రణవ్ మీర్ ప్రకారం, దేశీయ మార్కెట్లో బంగారం దాని ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయి నుంచి దాదాపు 20 శాతం తగ్గింది, వెండి దాదాపు 37 శాతం తగ్గింది, ఇది ఇటీవలి లాభాల బుకింగ్, ధరలలో ర్యాలీ తర్వాత సహజ క్షీణతను ప్రతిబింబిస్తుంది.విలువైన లోహాలకు 2025 అద్భుతమైన సంవత్సరంగా నిలిచింది. 1979 తర్వాత బంగారం అత్యధిక వార్షిక లాభాల్ని నమోదు చేసింది.ట్రంప్ సుంకాల భయాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన షేర్ల ధరలు పెరగవచ్చునే అంచనాలమధ్య ఫైనాన్షియల్ మార్కెట్లలో ఆందోళన ఏర్పడటంతో బంగారం, వెండి ధరలు కొత్త రికార్డుల్ని తాకాయి.బంగారం ధర ఈ ఏడాది జనవరి చివరి నాటికి 5,500 డాలర్లను దాటింది, వెండి ధర కూడా 'ఆల్‌టైమ్ హై'కి చేరింది.2026లో ఫెడరల్ రిజర్వ్ రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించవచ్చని వాల్‌స్ట్రీట్ వర్గాలు భావిస్తున్నాయి. వడ్డీ రేట్లు తగ్గితే బంగారం ఆకర్షణీయ పెట్టుబడిగా మారు తుంది. బంగారం ధరలు పెరగడానికి మరో పెద్ద కారణం లభ్యత. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ట్రేడ్ అసోసియేషన్ ప్రకారం ఇప్పటి వరకు 216,265 టన్నుల బంగారాన్ని మాత్రమే వెలికి తీశారు.కొన్నేళ్ల క్రితం వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేయడం మొదలు పెట్టడంతో బంగారం ధరలు పెరగడం మొదలైంది.అయితే గత ఏడాది కాలంలో అమెరికా సుంకాల వంటి అంతర్జాతీయ పరిణామాలు బంగారాన్ని మరింత ఆకర్షణీయ పెట్టుబడిగా మార్చాయి. ఆర్థికపరమైన ఆందోళనలు కూడా బంగారం విలువ పెరగడానికి కారణమైనప్పటికీ, పరిస్థితులు చక్కబడినప్పుడు లేదా లాభాలు చాలని ఇన్వెస్టర్లు భావించినప్పుడు ధరలు అంతే తేలిగ్గా పడిపోవచ్చు.అంతర్జాతీయ ఇంధన మార్కెట్లలోనూ ఇదే ట్రెండ్ కొనసాగింది. ముడి చమురు ధర 5 శాతానికి పైగా తగ్గింది. ప్రధాన చమురు ఉత్పత్తి సంస్థలు, యథాతథ స్థితిని కొనసాగించాలని నిర్ణయించడం, అమెరికా ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గొచ్చన్న సంకేతాలు వంటివి చమురు ధరలు తగ్గడానికి కారణాలుగా భావిస్తున్నారు.దీంతో పాటు అమెరికా డాలర్ విలువ పెరగడం కూడా ముడి చమురు ధరల తగ్గుదలపై ప్రభావం చూపింది.చమురు ధరను డాలర్లలో నిర్ణయిస్తారు. డాలర్ విలువ పెరిగే కొద్దీ అమెరికాయేతర దేశాలకు ముడి చమురు మరింత ఖరీదైనదిగా మారుతుంది.

# లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు వడివడిగా అడుగులు

**విశాఖపట్టణం- సూర్య వాస్తవం:**

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుందా? వరుసగా ఎన్నికలు రానున్నాయా? ముం దుగా సర్పంచ్ ఎన్నికలను పూర్తి చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. అయితే రాష్ట్రంలో ముందుగా మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. మార్చి 17తో మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. సర్పంచ్ల పదవీకాలం ఏప్రిల్ 4 తో ముగియనుంది. ఎంపీటీసీలతో పాటు జడ్పిటిసి లకు సంబంధించిన పదవీకాలం జూన్ వరకు ఉంది. ఈ తరుణంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నీలం సాహ్ని సిద్ధమని ప్రకటించారు. జిల్లాల యంత్రాంగాలను సిద్ధం చేశారు. ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల రూపకల్పన వంటివి ఇప్పటికే దాదాపు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ దూకుడు చూస్తుంటే మే నెలలో పంచాయితీ, అక్కడ కొద్ది రోజులకే మున్సిపాలిటీ, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలను పూర్తిచేసేందుకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అర్థమవుతోంది.మరోవైపు రాజకీయ పరిస్థితులను చూస్తుంటే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి శాతం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయిలో పుంజుకోలేదు. ఇటువంటి సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేస్తే.. మూడు పార్టీల మధ్య పదవుల సర్దుబాటు చేస్తే.. వచ్చే మూడేళ్లలో మూడు పార్టీల శ్రేణులు సమన్వయంతో పనిచేస్తాయి. అందుకే వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మూడు పార్టీల నాయకత్వాలు తమ పార్టీల శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే బలం ఉన్నచోట







మాత్రమే అభ్యర్థులను రంగంలోకి దించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు ప్రచారం నడుస్తోంది. ప్రజల్లో బలం ఉన్న పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత మాత్రం బలపడకుండా చూడాలని కూటమి భావిస్తున్నట్లు సమాచారం.అయితే ఈనెల 20 తరువాత దేశవ్యాప్తంగా తొలి విడత జన గణన మొదలవుతుంది. సుమారు ఏడాదిన్నర ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఈ లెక్కన 2027 లోనే ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. అయితే 2018లో చంద్రబాబు చేసిన తప్పిదం అదే. అప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చంద్రబాబు ఆసక్తి చూపలేదు. 2019 ఎన్నికల్లో ఆ ప్రభావం కనిపించింది. ఇప్పుడు జనాభా గణ న అంటూ వాయిదా వేస్తే మాత్రం కూటమి పార్టీలకు ఇబ్బంది కరం.. పైగా స్థానిక సంస్థల ఎన్నికలకు కులగణన అనేది అడ్డంకి కాదు. ఎందుకంటే ఆర్థిక సంఘం నిధులన్నీ స్థానిక సంస్థల పాలకవర్గాల తోనే సంబంధం ఉంటుంది. పాలకవర్గాలు ఉంటేనే ఆర్థిక సంఘం నిధులు విడుదలవుతాయి. అయితే ఈ పరిణామాలన్నీ చూస్తుంటే మాత్రం వేసవిలో స్థానిక సంస్థల ఎన్నికలు ఖాయం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# దాడులు- ప్రతి దాడుల సంస్కృతా...

**విజయవాడ-సూర్య వాస్తవం:**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత కొన్నేళ్లుగా సాగుతున్న "దాడులు-ప్రతిదాడుల" సంస్కృతిలో ఒక కీలక మార్పు కనిపిస్తోంది. మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జోగి రమేశ్ నివాసంపై జరిగిన దాడి ఉదంతం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అయితే, ఈ ఘటనలో చర్చనీయాంశం దాడి మాత్రమే కాదు.. ఆ దాడి జరిగిన తర్వాత ప్రస్తుత ప్రభుత్వం స్పందించిన తీరు, తీసుకున్న నిర్ణయాలు విశ్లేషకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి.టీడీపీ యువనేత, ప్రస్తుత మంత్రి నారా లోకేశ్‌పై జోగి రమేశ్ గతంలో చేసిన కొన్ని అనుచిత వ్యాఖ్యలు టీడీపీ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి. ఈ నేపథ్యంలోనే ఆగ్రహంతో ఊగిపోయిన కొందరు టీడీపీ కార్యకర్తలు, నేతలు జోగి రమేశ్ ఇంటిపై దాడికి దిగారు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, రాళ్లు రువ్వడం, పెట్రోల్ బాటిళ్లు విసిరి మంటలు రాజేయడం వంటి తీవ్రస్థాయి చర్యలకు పాల్పడ్డారు. ఇది శాంతిభద్రతల పరంగా పెద్ద చర్చకు దారితీసింది.సాధారణంగా అధికార పార్టీ కార్యకర్తలు ప్రతిపక్ష నేతలపై దాడులు చేసినప్పుడు, ప్రభుత్వం వారిని వెనకేసుకొస్తుందనే ముద్ర భారత రాజకీయాల్లో బలంగా ఉంది. కానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో భిన్నమైన వైఖరిని ప్రదర్శించారు. ఈ దాడి ఘటనను ఆయన తీవ్రంగా పరిగణించడమే కాకుండా, "చట్టం ఎవరికైనా ఒక్కటే.. తప్పు చేసిన వారు మన పార్టీ వారైనా సరే కేసులు నమోదు చేయాల్సిందే" అని పోలీసులను ఆదేశించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సీఎం ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు 40 మంది టీడీపీ నేతలపై కేసులు నమోదు చేశారు. వీరిలో 11 మంది కీలక నేతలను అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిబంధనల ప్రకారం వారికి స్టేషన్ బెయిల్ మంజూరు కావడంతో విడుదలయ్యారు, కానీ చట్టపరమైన ప్రక్రియను మాత్రం ప్రభుత్వం అడ్డుకోలేదు.ఈ ఘటనను విశ్లేషిస్తున్న వారు సహజంగానే గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఖరితో పోల్చుతున్నారు. టీడీపీ నేతలు ప్రధానంగా రెండు అంశాలను ఇక్కడ గుర్తు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర





కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడి చేసినప్పుడు, బాధ్యులపై చర్యలు తీసుకోవడం మాట అటుంచి, తిరుగుబాటు చేసిన టీడీపీ నేతలపైనే రివర్స్ కేసులు నమోదయ్యాయని వారు ఆరోపిస్తున్నారు. గతంలో అసభ్య పదజాలంతో ప్రత్యర్థులను దూషించిన వారికి పదవులు కట్టబెట్టడం ద్వారా వైఎస్సార్సీపీ "అరెస్టుల కంటే అభినందనలకే" ప్రాధాన్యత ఇచ్చిందని టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. దీనికి భిన్నంగా, ఇటీవల వై.ఎస్. భారతిని అసభ్య పదజాలంతో దూషించిన ఐటీడీపీ కార్యకర్తపై చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని, జైలుకు పంపించడం ద్వారా "తప్పు ఎవరి వైపు ఉన్నా క్షమించేది లేదని" సంకేతాలు పంపినట్లయింది.

ఒక ప్రభుత్వం తన సొంత కార్యకర్తలపై కేసులు పెట్టడం అనేది రాజకీయంగా సాహసోపేతమైన నిర్ణయమే. దీనివల్ల క్యాడర్‌లో కొంత అసంతృప్తి కలిగే అవకాశం ఉన్నప్పటికీ, సాధారణ ప్రజల్లో ప్రభుత్వ ప్రతిష్ట పెరుగుతుంది. "రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం. కానీ అవి భౌతిక దాడుల వరకు వెళ్లినప్పుడు ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహ రించకపోతే సమాజంలో అరాచకం పెరు గుతుంది. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం వ్యవస్థల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని కలిగిస్తుంది." అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.జోగి రమేశ్ ఇంటిపై దాడి ఘటన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక పాఠంగా నిలిచిపోనుంది. అధికారంలో ఉన్నాం కదా అని చట్టాన్ని అతిక్రమిస్తే, సొంత ప్రభుత్వం కూడా వెనకేసుకురాదని ఈ ఉదంతం స్పష్టం చేస్తోంది. గత ప్రభుత్వ తీరుకు, ప్రస్తుత ప్రభుత్వ జవాబుదారీతనానికి మధ్య ఉన్న ఈ వ్యత్యాసమే తమను ప్రజల్లో మెరుగ్గా నిలబెడుతుందని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. కేవలం ఎన్నికల హామీలే కాకుండా, పరిపాలనలో, శాంతి భద్రతల నిర్వహణలో ఇటువంటి కఠిన నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్తుకు శుభసూచకం

## అంగన్వాడీ టీచర్, ఆమె కుమారుడు దారుణ హత్య



**అనంతపురం/శింగనమల - సూర్యవాస్తవం:** శింగనమల మండలం తరిమెల గ్రామంలో అంగన్వాడీ టీచర్, ఆమె కొడుకు దారుణ హత్యకు గురయ్యారు. ఎల్లమ్మ(38)అనే అంగన్వాడీ టీచర్, ఆమె కొడుకు చిన్న(22)ను అత్యంత కిరాతకంగా హతమార్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..గ్రామానికి చెందిన నల్లప్ప అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు..నల్లప్ప చనిపోవడంతో రెండు కుటుంబాల మధ్య ఆస్తి తాగదాలు.. రెండో భార్యను, ఆమె కొడుకును మొదటి భార్య కుమారులు హత్య చేసినట్లు భావిస్తున్నారు. ఆస్తి తగాదాలతోనే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు సమాచారం.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లీకొడుకు హత్యల ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ జగదీష్





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం:** శింగనమల మండలం తరిమెల గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకున్న తల్లి--కొడుకు హత్యల ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ జగదీష్ మంగళవారం పరిశీలించారు. తరిమెల గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ఎల్లమ్మ, ఆమె కుమారుడు చిన్నాను ఆస్తి తగాదాల నేపథ్యంలో నిన్న రాత్రి హతమార్చినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. సమా చారం అందుకున్న జిల్లా ఎస్పీ ఘటనా స్థలాన్ని శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్ తో కలసి స్వయం గా పరిశీలించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఫోరెన్సిక్ ఆధారాలు, రక్తపు మరకలు, ఇతర సాంకేతిక ఆధారాలకు సంబంధించి అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడి ఘటనకు దారి తీసిన పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం కొంత కాలంగా ఆస్తి వివాదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నిందితులను గుర్తించి, అత్యంత త్వరితగతిన అరెస్టు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వెల్లడించారు.

## ఉచిత ఇన్కమ్ టాక్స్ అసెస్మెంట్ సేవలు ప్రారంభం




**కదిరి- సూర్య వాస్తవం:** యూ.టీ.ఎఫ్ కదిరి డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోంలో సాయంకాలం 6:00 నుండి 8:30 వరకు ప్రతిరోజు ఉద్యోగ, ఉపాధ్యాయ లకు గత సంవత్సరాల వలె ఈ సంవత్సరం కూడా ఉచితంగా ఇన్కమ్ టాక్స్ అసెస్మెంట్ చేసి ప్రింట్ ఇవ్వబడును. ఈ అవకాశాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉపయో గించుకోవాలని యూ.టీ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాసులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మల్లికార్జున, రవివర్ధన్ రెడ్డి, యూటీ ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చెన్నూర్ తాహెర్ వలి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్, జిల్లా మున్సిపల్ కమిటీ కన్వీనర్ మధుసూదన్, సీనియర్ నాయ కులు సుబ్బారెడ్డి, జిల్లా క్రీడల కన్వీనర్ ఆజం బాషా, సంతోష్ కుమార్,హనీఫ్, మనోహర్, ఖాజా మోహియోద్దీన్.నజీర్, బ్రహ్మేంద్ర, భార్గవ, హనీఫ్ ఖాన్,రెడ్డి రాజేష్, రమణ నాయక్,మదన్ మోహన్ రెడ్డి, సుధాకర్, ఫయాజ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రత్యేక అలంకరణలో పెద్దమ్మతల్లి



**పామిడి- సూర్య వాస్తవం:** పామిడి మండలం ఓబులాపురం గ్రామంలో వెలసిన గ్రామదేవత పెద్దమ్మ తల్లిని మూడో వార్షి కోత్సవం సందర్భంగా మాఘ మాసం మంగళవారం అభిషేకాలు అర్చనలు అనంతరం ప్రత్యేక కలంకారణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు నక్క రామాంజనేయులు, పాపిరెడ్డి, మాట్లాడుతూ కొలిచిన వారికి కొంగుబంగారనిమిచ్చే పెద్దమ్మ తల్లి అని భక్తాదాలకు తెలియజేశారు. గ్రామంలో ఉన్న భక్తాదులు అమ్మ వారిని పెద్ద ఎత్తున దర్శించుకోని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పురపాలక అధికారులు పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి

- రాయచోటిని ఆదర్శ పురపాలకగా తీర్చేందుకు అధికారులు కృషి చేయాలి
- ప్రభుత్వ అందించే పథకాలను అధికారులు గడపగడపకు వెళ్ళి ప్రజలకు చేర్చాలి
- చెత్త సేకరణకు మంజూరైన 6 ఆటోలను ప్రారంభించిన మంత్రి





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా రాయ చోటిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.రాయచోటి



పురపాలకలో చెత్త సేకరణకు మంజూరైన ఆరు ఆటోలను పూజలు నిర్వహించి,జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్మూలనకు అధికారులు కృషి చేయాలన్నారు. రాయచోటిని పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయడం జరుగుతుందని, ఆయన తెలిపారు రాష్ట్రంలోని రాయ చోటిని ఆదర్శ పురపాలకగా తీర్చిదిద్దేందుకు అధికారులు కూటమి నాయకులు అంతా కలిసి కృషి చేయాలని ఆయన తెలిపారు. ప్రతి వార్డులో ప్రతి గడపకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసి, అర్హులందరికీ అందజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రానున్న ఎన్నికలలోపు ప్రతి వార్డులో త్రాగునీరు, రహదారులు, విద్యుత్తు వంటి సమస్యలు 100శాతం పరిష్కారం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి ప్రధాన కారణం జగన్

- ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్




**పత్తికొండ టౌన్ - సూర్యవాస్తవం:** రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడా నికి ప్రధాన కారణం వైఎస్ జగన్మో హన్ రెడ్డేనని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ అన్నారు. రాతన గ్రామం లో హంద్రీనీవా కాలువ ద్వారా 108 చెరువులు నింపే ప్రాజెక్టులో భాగంగా రాతన చెరువును కృష్ణా జలాలతో నింపిన సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్, కర్నూలు జిల్లా గ్రంధాల చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు చెరువులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి ప్రధాన కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ అన్నారు. ఇది ముమ్మాటికీ రాయలసీమకు జగన్ చేసిన ద్రోహమేనన్నారు. జగన్ రెడ్డి చేసిన తప్పు చేసి కప్పిపెట్టి, తమ ప్రభుత్వంపై బురద జల్లడం సరికాద న్నారు. 40 ఏళ్లలో వైఎస్ కుటుంబం చేయలేని పనిని సీఎం చంద్ర బాబు చేసి చూపించారని ఎమ్మెల్యే కెఈ శ్యామ్ బాబు కొనియాడారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా సీఎం చంద్రబాబు తీర్చిదిద్దారని అన్నారు .హంద్రనీవా ద్వారా కర్నూల్ నుండీ కుప్పం వరకూ సాగు నీరందించామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించేలా సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమకు తాగు, సాగునీరు కల్పించిన ఘనత ముఖ్యమత్రి చంద్రబాబుదేని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మనోహర్ చౌదరి, పాలెగర్ రామానాయుడు, తుగ్గలి మండల కన్వీనర్ తిరుపాలు నాయుడు, పత్తికొండ మండల కన్వీనర్ కడవల సుధాకర్, తుమ్మల ఈరన్న, మైరాముడు, సీతారాముడు, మహిళా నాయకురాలు ఈరమ్మ, ఇతర ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తాం

- మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల మధుసూదన్ రెడ్డి
- స్థలాన్ని ఇవ్వాలని ఎమ్మార్వోకు వినతిపత్రం అందించిన కాలనీవాసులు



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రాజారెడ్డి కాలనీలో పరిధిలో నూతన దేవాలయానికి స్థలానికి, నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళ వారం రాజారెడ్డి కాలనీవాసులు దేవాలయం ఏర్పాటు కొరకు స్థలాన్ని ఇప్పించాలని తీసుకువెళ్లారు. ఈ మేరకు తూగుట్ల మధు , ఎమ్మార్వో కార్యాలయానికి వాళ్లతో పాటు ఎక్కడికి వెళ్లి ఎమ్మార్వో కు దేవదానికి స్థలాన్ని మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం విలేకరులతో మధు మాట్లాడుతూ దేవాల యాలు కేవలం ఆరాధన స్థలాలే కాకుండా గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని దేవాలయాల నిర్మాణంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తుల మనసుల్లో శాంతి, భక్తి భావనలు పెంపొందుతాయని ఆ ప్రాంతం ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు అవసరమైన సహాయ సహకారాలు అంది స్తానని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి చొరవ చూపుతున్న ఆలయ కమిటీ సభ్యులు, ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, లోక్ నాథ్ రెడ్డి, త్రిలోకనాథ్ రెడ్డి, కుమారు, రంగస్వామి, శివ సూరి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ చేయాలి



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** బ్రహ్మంగారిమఠం మండలంలోని రైతులకు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులకు రైతులు గురవుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ... బ్రహ్మంగారి మఠం మండలంలో సచివాలయాలకు వచ్చేటువంటి అరాకుర యూరియా ఐదు ఎకరాలు ఉన్న రైతులకు కూడా ఒక బస్తా తోనే సరిపెట్టడం అనేది సరైనది కాదని, రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇలా అరాకుర యూరియా సరఫరా చేయడం దారుణం అని వారన్నారు. ప్రైవేట్ షాపులలో ఒక యూరియా బస్తా నాలుగు వందల నుండి ఐదు వందల రూపాయలు అమ్మకాలు చేస్తున్న అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని వారన్నారు. సంవత్సరానికి కమిషన్ లతో అధికారులు సైలెంట్ అవుతున్నారని, ప్రవేట్ వ్యక్తులు వారికి ఇష్టం వచ్చిన ధరలకు ఏరియా బస్తాలను అమ్మకాలు జరుపుతున్నారు. అలాగే సచివాలయాలకు వచ్చిన యూరియా రాజకీయ ప్రలోభంతో కావలసిన వారికి కావాల్సినంతగా పక్కదారి పడుతుందని వారు అన్నారు. వ్యవసాయ అధికారులు అంచనా ప్రకారం డీడీలు తీయకపోవడంతోనే యూరియా కొరత వస్తుందని, రైతులకు సరిపడా యూరియా అందుబాటులోకి అధికారులు తీసుకురాక పోవడం దారుణమని వారు అన్నారు. ప్రైవేట్ షాపులను బ్రతికించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని వారు అన్నారు. జిల్లాస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని రైతన్నలు ఆదుకోవాలని. లేనిపక్షంలో మండలంలో రైతులతో కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల మండల కమిటీ సభ్యులు గండి గురయ్య, నరసింహా, అజయ్ లు పాల్గొన్నారు.

# రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

**- సీఎంకు కృతజ్ఞతలు తెలియజేసిన రైతులు**
**- ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**




**ప్యాపిలి – సూర్య వాస్తవం:** ప్యాపిలీ మండలం వెంగళంపల్లె గ్రామంలో మంగళవారం మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ప్యాపిలి ఎమ్మార్వో, రాము, శ్రీనివాసులు ప్రభాకర్ రెడ్డి,జైశీలమ్మా, వెంకటప్ప, వెంగళం పల్లె టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్య ప్రకాష్ రెడ్డి, వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ప్యాపిలి మండలంలోని వెంగళం పల్లె గ్రామంలో రీ సర్వే ద్వారా పూర్తయిన రైతులకు డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పట్టాదారు పాసు పుస్తకాలు భూమి యాజమాన్యపు హక్కు పత్రాలు, గ్రామంలో ఎవరెవరికి ఎంతెంత భూమి ఉంది. ఏ సర్వే నంబర్‌లో ఉంది. ఆ వ్యక్తి ఎలా ఉంటాడు అనే వివరాలతో పట్టాదారుల ఫోటోలు అతికించి 1-బి రిజిస్టర్ను తయారు చేసి దానిని బట్టి తహసీల్దారు పట్టాదారు పాసు పుస్తకాలు జారిచేసారు. ఈ 1-బి రిజిస్టర్ ను పూర్వం 10 (1) ఖాతాల రిజిస్టర్ అనేవారు. గ్రామంలోని ప్రభుత్వభూమిని మినహాయించి మొత్తం ప్రైవేటు భూమి ఈ పుస్తంలోకి లెక్కలోకి వస్తుంది. వ్యవసాయానికి ఉపయోగించే మొత్తం ప్రైవేటు భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు ఎమ్మార్వో జారీ చేశారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోలు ఉన్న పాస్ పుస్తకాలు రద్దు చేసి, తెలుగుదేశం ప్రభుత్వం దాని స్థానంలో కొత్త రాజముద్రతో చట్టబద్ధ గుర్తింపు ఉన్న పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. పరదర్శకంగా రెవెన్యూ రికార్డులు పరిశీలించి భూమి యజమాన్యం పై స్పష్టత కల్పించడం జరిగింది. తహసిల్దార్ ఆధార్, భూమి వివరాలు పరిశీలించి అక్కడి కక్కడే సవరణలు చేయడం జరుగుతుంది. చనిపోయిన రైతుల స్థానంలో వారి వారసులకు పాస్ పుస్తకాలు అందించడం జరుగు తుందని సందర్భంగా తెలియజేశారు. అలాగే మండలానికి చెరువుల ద్వారా నీటిని అందించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి మండలం రైతులు ఆనందంతో కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్యాపిలి ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతుల అభివృద్ధి కొరకు 52 లక్షల లోన్ చెక్కులను డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ రైతులకు పంపిణీ చేశారు.

# సమయాన్ని వృథా చేయకుండా చదువుపైనే దృష్టి పెట్టాలి

**- పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి**



**వేంపల్లె – సూర్య వాస్తవం:** విద్యార్థులు సమయాన్ని వృథా చేయ కుండా దృష్టి అంతా చదువుపైనే పెట్టి భవిష్యత్తును బంగారు బాట వేసుకోవాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ తలిశెట్టి సుబ్రహ్మణ్యం ప్రభుత్వ బాలుర, తలిశెట్టి శేషమ్మ బాలికల పాఠశాలల్లో 55వ వారోత్సవాన్ని వేరు వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల్లో స్థల దాతలైన కుటుంబ సభ్యులకు పాఠశాల తరుపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రతి నిమిషం చాలా విలువైనదని కాబట్టి విలువైన సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికి తల్లిదండ్రుల తర్వాత గురువులకు కూడ గౌరవించడం అనేది మరవరాదని చెప్పారు. పండుగ వాతా వరణంలో ప్రతి ఎడాది స్థల దాతలైన కుటుంబ సభ్యులతో రెండు పాఠశాలలో వార్షికోత్సవం జరుపు కోవడం చాల సంతోషకరమని చెప్పారు. బాలుర, బాలికల పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయిలో ఆయా రంగాల్లో ఉన్నారని వారిని నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కష్టమైన ఇష్టంగా చదవి ట్రిపుల్ ఐటిలో సీటు సంపాదించాలని కోరారు. ప్రతి విద్యార్థికి లక్ష్యం అనేది ఉండాలని అ లక్ష్యం ఉంటే విజయం మన వైపు ఉంటుందని చెప్పారు. అనంతరం ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి,




యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థికి చదువు చెప్పే గురువులే భయపడుతు న్నారని చెప్పారు. అరచేతిలో సెల్ ఫోన్ వచ్చిన తర్వాత పరిస్థితులు మారి పోయినట్లు చెప్పారు. గురు వులను గౌరవిస్తే భవిష్యత్తు అంధకారం లేకుండా జీవితం అంతా సంతోషంగా ఉంటారని చెప్పారు. విద్యార్థులు ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న గురువులను గౌరవిస్తే భారత భావి పౌరులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చదువుతో పాటు సంస్కారం ఉండాలని కోరారు. అన్ని రంగాల్లో బాలికల, బాలుర పాఠశాల విద్యార్థులు గుర్తింపు తెచ్చుకొంటున్నారని చెప్పారు. క్రమ శిక్షణ అనేది ప్రతి విద్యార్థికి ముఖ్యం అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఒక స్థాయిలో నిలబ డాలని ఆకాంక్షించారు. ప్రతి ఎడాది విద్యార్థులు నగదు బహుమతిలు అందిస్తున్న దాతలను విద్యార్థులు మరిచి పోరాదని చెప్పారు. అనంతరం ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన, క్రీడాల్లో, చదువులో రాణించిన విద్యార్థులను నగదు బహుమతులను దాతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ నరసింహా రెడ్డి, పాఠశాల హెచ్ఎంలు శ్రీనువాసులు రెడ్డి, నాగాంజ నేయులు, రాజశేఖర్, ధర్మారెడ్డి, స్థల దాత కుటుంబ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైతు సేవ కేంద్రంలో సజావుగా యూరియా పంపిణీ

**తొండూరు – సూర్య వాస్తవం :** తొండూరు మండలంలోని తొండూరు, మల్లెల, బూచుపల్లి, మడూరు రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు సంబంధించి మొత్తం 46 టన్నులు యూరియా కేంద్రాలకు చేరిందని మండల వ్యవసాయాధికారి రాజు వివరించారు. ప్రతి రైతుకు రెండు బస్తాల చొప్పున సమానంగా పంపిణీ చేస్తామన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసి క్రమబద్ధంగా యూరియా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు హుస్సేన్, సుదర్శన్ చురుకుగా పాల్గొనగా, ఆయా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యూరియా సమయానికి అందడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**- ఎస్ఐ తిరుపాల్ నాయక్**



**వేంపల్లె – సూర్య వాస్తవం:** వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో, తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసర మని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. మద్యం సేవించి నడపడం, మైనర్‌లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా, కానిస్టేబుల్ రఘు నాథ్ రెడ్డి, రాంబాబు, నాయబ్ రసూల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# పార్టీ పదవుల్లో యువతకు ప్రాధాన్యత కల్పించాలి

**- జిల్లా అధ్యక్షుడుని కలిసిన వేంపల్లె యువ నేతలు**

**వేంపల్లె – సూర్య వాస్తవం:** టీడీపీకి చెందిన పదవుల్లో యువతకు కూడ ప్రాధాన్యత కల్పించి పదవులు కట్ట బెట్టాలని తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డిలు కోరారు. మంగళవారం జమ్మలమడుగులోని టీడీపీ కార్యాలయంలో ఉన్న టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామి రెడ్డిని వేంపల్లెకు చెందిన తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అహమ్మద్ అలీ (సెట్) లు మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామి రెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించారు. పార్టీలో ఉత్సాహం పెంచేందుకు యువతకు కూడ అవకాశాలు ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చేందుకు యువత పార్టీ కోసం కృషి చేశారని తెలిపారు. ఉన్న అవకాశాలను యువతకు కూడ కల్పించి భాగ స్వాములు చేయాలని కోరారు. పార్లమెంటరీ పదవుల్లో యువతకు ప్రాధాన్యత కల్పించి పార్టీ పదవులు ఇవ్వడం జరుగుతుందని భూపేష్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా పదవులు పొందిన వారి ప్రమాణ స్వీకారం పూర్తి అయిన తర్వాత మిగిలిన పార్టీ పదవులను ఎక్కువ శాతం యువతకే కల్పిస్తామని చెప్పినట్లు తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగధర్ రెడ్డి తెలిపారు. భూపేష్ రెడ్డిని కలిసిన వారిలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

# నేడు శ్రీవారి కళ్యాణం చూతం రారండి

**- బివిఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ ఆధ్వర్యంలో అన్నదానం**



**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ పద్మావతి వెంకట రమణ ఆలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు బుధవారం పద్మావతి వెంకటరమణని కళ్యాణం కమనీయంగా నిర్వహించడం జరుగుతుందని, వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర దక్షిణ ద్వారం దాత మరియు అన్నదాత బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి బ్రదర్స్ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా బి వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాఘ మాసంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మో త్సవాలలో కలియుగ దైవం మా ఇంటి ఇలవేల్పు శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో స్వామి వారిపై భక్తి భావంతో సొంత నిధు లతో అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా శ్రీవారి కళ్యాణం కమనీయంగా వేద పండితులచే నిర్వ హించడం జరుగుతుందని, పులివెందుల నియోజకవర్గం ప్రజలందరూ వచ్చి స్వామివారి కళ్యాణం తిలకించి స్వామివారి ఆశీస్సులు పొందాలని బివిఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ బ్రదర్స్ పులివెందుల నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా ఆహ్వానం పలుకుతూ దేవదేవుని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ పిలుపునిచ్చారు.

# రాజకీయ అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**- వైసీపీ రెచ్చగొట్టే ధోరణిని మానుకోవాలి**
**- టీడీపీ నాయకుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి**



**పులివెందుల – సూర్య వాస్తవం :** వైసీపీ రెచ్చగొట్టే ధోరణిలో చేస్తున్న రాజకీయ అనుచిత వ్యాఖ్యలకు తెదేపా శ్రేణులు సమనయనం పాటించి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్న రాష్ట్ర అధినాయకత్వం ఆలోచనలను ఆచరణలో పెట్టాలని తెదేపా నాయకుడు మద్దూరు వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన స్వగృహం నందు ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో రాష్ట్రంలో చోటు చేసుకున్నటువంటి సంఘటనలపై ప్రతిస్పందిస్తూ రాష్ట్రంలో 11 సీట్లతో పని పాట లేకుండా కాలం నెట్టుకొస్తూ అధికార పార్టీపై అబాండాలు వేస్తున్నారని, రాష్ట్రంలో బలమైనటువంటి కమ్మ రెడ్డి సామాజిక వర్గ నేతలు తమ వ్యక్తిగత కార్య క్రమాలతో కాలం గడుపుతుంటే కాపు సామాజిక వర్గానికి చెందినటువంటి పేర్ని నాని మరియు అంబటి రాంబాబులు లేనిపోని మాటలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టి అలజడి సృష్టిస్తున్నటువంటి పార్టీ వైకాపా పార్టీ అని, అంబటి రాంబాబు వ్యాఖ్యలను వారి కుమార్తె అర్థం చేసుకుని ముందుగా వారి నాన్నను మంద లించాలని, కావున ఇప్పటికైనా వైకాపా పార్టీ నేతలు మా అధినేతపై కానీ, యువ నేత ఇతర మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని హితువు పలికారు.

# ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం

**- ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం : యుటిఎఫ్**



**గాండ్లపెంట- సూర్య వాస్తవం :** శ్రీ సత్య సాయి జిల్లా గాండ్లపెంట ప్రభుత్వ పాఠశాలలో చక్కటి పరిజ్ఞానంతో బడి అంటే ఉపాధ్యా యులు, విద్యార్థి, నాలుగు గోడలు, సిలబస్, పరీక్షలు, ర్యాంకులు మాత్రమే కాదు. ఈ బడి చుట్టూ సమాజం ఉంది. భవిష్యత్తులో ఈ బడిలో తయారయ్యే బాలబాలికలు సమాజ అవసరాలు తీర్చగలిగిన వనరులుగా మారాలి అనేది విద్య యొక్క లక్ష్యం. ఆ లక్ష్య సాధన మన చేతుల్లోనే ఉంది. కాబట్టి అటువంటి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం ఉపాధ్యాయులందరి బాధ్యత అని ప్రధానో పాధ్యాయులు ప్రసాద్,యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, రాష్ట్ర కౌన్సిలర్ చెన్నూరు తాహెర్ వలి పిలుపునిచ్చారు. గాండ్లపెంట మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ భావిభారత పౌరులను సమాజం పట్ల బాధ్యతగా, కుటుంబం పట్ల గౌరవంగా, తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకునే పౌరుడుగా తయారు చేయటం మన బాధ్యతగా భావించి పని చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. 27 నూతన అకాడమిక్ సంవత్సరం జూన్ ప్రారంభం కాబోతుంది. బడి ఈడు కలిగిన పిల్లలందరూ మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించే దానికోసం ఉపాధ్యాయులుగా మనం ప్రత్యేక భాధ్యతలు తీసుకోవాలి. తల్లిదండ్రులకు ప్రభుత్వ బడి పట్ల నమ్మకాన్ని కలిగించే బాధ్యతను కూడా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

ఒకప్పుడు ప్రభుత్వ బడి నీతి, నిజాయితీగా కులమత బేధం లేకుండా అందరం కలిసి ఉండే సమానత్వ భావం నేర్పింది. మన భవిష్యత్తుకు భరోసానిస్తూ మనకి ఆర్థిక శక్తినిచ్చింది. మన బిడ్డల్ని తీర్చిదిద్దుకునే అవకాశం ఇచ్చింది. ఇప్పుడు అలాంటి బడి బలహీనం కాకుండా బలోపేతం కోసం మనం కృషి చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ బడిలో ఉన్న సదుపాయాలని పిల్లల తల్లిదండ్రులకు చెప్పి, వారిలో ప్రభుత్వ బడిపై నమ్మకాన్ని కలిగించాలి. మీ బిడ్డలను భావిభారత పౌరులుగా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన మను షులుగా తీర్చిదిద్దుతామనే ఒక భరోసా, నమ్మకాన్ని సమాజానికి కల్పించే పని చేద్దామని చెప్పారు. అందుకోసమే యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఫిబ్రవరి నుండి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ పనిలో యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలే కాకుండా ఉపాధ్యాయ మిత్రు లందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం క్యాంపెయిన్ కు సంబంధించిన గోడ పత్రికలను స్థానిక నాయకులు రమణ నాయక్, బిట్రా శ్రీనివాసులు, చంద్రశేఖర్, మహేష్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు శ్రీనాథ్ రెడ్డి, నరసింహారెడ్డి, చిన్నప్పయ్య, మురాద్ షా వలి, హరి ప్రసాద్, లక్ష్మీనారాయణ రెడ్డి, ఉమా మహేశ్వర, రాజశేఖర్, వివేకానంద రెడ్డి, రాజారత్నం, నాగ శేషు తదితరులు కలసి ఆవిష్కరించారు.

## దళితులపై జరుగుతున్న దాడులకు పరాకాష్టగా

# ఎమ్మార్పీఎస్ నాయకుడి హత్య

**- అంబేద్కర్ విగ్రహం వద్ద ఏపీఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన**



**అనంతపురం - సూర్య వాస్తవం:** దళితులపై దాడులు ఆగకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ చేపడతామని హెచ్చరించారు దళిత నాయకులు . కర్నూలు జిల్లా బొందిమడుగుల గ్రామంలో రాజకీయ న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుడి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన తెలియ జేసారు. ఈ కార్యక్రమలో మాట్లాడుతూ ట్రాక్టరుతో గుద్ది. రాడ్లతో దాడి చేసిన హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నరు.ఈ ఘటన దళితులపై జరుగుతున్న దాడులకు పరాకాష్టగా మారిందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. హత్య చేసిననిందితులను వెంటనే గుర్తించి నాన్ బెల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించా లని డిమాండ్ చేశారు బాధిత కుటుంబానికి న్యాయం చేయా లని డిమాండ్ చేశారు. దళితుపై జరుగుతున్న దాడులపై స్పందించాల్సిన దళిత ఎమ్మెల్యేలు హోం మంత్రి మౌనంగా ఉండటం బాధాకరమన్నారు. పనికిమాలిన విషయాలు పై స్పందించే ప్రభుత్వం దళితులు పట్ల చిత్తశు ద్ధి ఉంటే రమేష్ కుటుంబానికి ప్రత్యేకంగా ప్రభుత్వం నుండి ప్రభుత్వ ఉద్యోగం రూ. 10 లక్షలు డబ్బులు ఇచ్చి రమేష్ కుటుంబం ఆదుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు .కేపీ నారాయణస్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.యు. చిన్న పెద్దన్న రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు.రమణ. జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు. ఎమ్మార్పీఎస్ నాయకులు. పకీరప్ప, కుల్లాయప్ప రాజు. సత్యమయ్య. సంజీవులు. రామకృష్ణ. మురళి. రామాంజనే యులు. ఓబులేసు. అనిల్ ముత్యాలు. మహిళ నాయకు రాలు కుల్లయమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చడం దుర్మార్గం..

**- కుల మతాలకు అతీతంగా రాజశేఖర్ రెడ్డి సేవలను మరువలేము...**

**- షర్మిల రెడ్డి నాయకత్వంలో పనిచేయడం గర్వకారణం..**

**- పేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం.. గౌని ప్రతాపరెడ్డి**





**రాయదుర్గం - సూర్య వాస్తవం:** కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం చాలా బాధాకరమని రాయదుర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ గౌని ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. కళ్యాణదుర్గం, శెట్టూరు మం డలం, ఐదు కల్లు గ్రామంలో కళ్యాణ్ దుర్గం ఇంచార్జ్ రాంభూపాల్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథక పరిరక్షణ యాత్రలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి, గౌని ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డి మాట్లాడుతూ.... కుల మతాలకు ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను ప్రజలు ఇప్పటికీ మరువలేదని ఆమె పేర్కొన్నారు. పేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని, పేదల కోసం 20 సంవత్సరాల క్రితం వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టితే గత పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవానికి ఉపాధి కల్పించి, వారి కుటుంబాలకు భరోసా కాంగ్రెస్ పార్టీ నిలబడిందని ఆమె పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకశీ పేరును మార్చి పేద ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుంది అన్నారు. సంవత్సరానికి 500 కోట్లు ఖర్చుతో ఉపాధి హామీ పనులను చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే ఇప్పటి ప్రభుత్వాలు చేసిన తప్పిదాలతో 5000 కోట్లు ఉపాధి హామీ పనులకు కావాల్సి వస్తుందన్నారు. ఉపాధి హామీ లేకపోతే గతం మాదిరిగా గ్రామాలు వదిలి ఖాళీ చేసి వలస వెళ్లి, పిల్లల్లో ఒకచోట భార్య ఒకచోట భర్త ఒకచోట తల్లిదండ్రులకు చోట విడివిడిగా బతకాల్సిన దుస్థితి ఆంధ్రప్రదేశ్లో ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి కార్పొరేట్ సంస్థలపై ఉన్న మమకారం పేదలపై లేదని ఆమె మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన పొరపాట్లను సక్కదిద్దుకొని పేద ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఎలా అమ్ములు పరుస్తారో చెప్పాలని సీఎం చంద్రబాబును షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. అనంతరం గౌని ప్రతాప్ రెడ్డి మాట్లా డుతూ... రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆధ్వర్యంలో పనిచేయడానికి ప్రతి కార్యకర్త సంతృప్తిగా ఉన్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలను ప్రజలు తప్పుపడుతున్నారని ఇప్పటికైనా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును యధాతథంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వసంత్ కుమార్ గౌడ్ జగన్మోహన్ రెడ్డి మహబూబ్ బాషా రఫీక్ భాయ్ అనిల్ కుమార్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల దుకాణాలలో తనిఖీలు

**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల వ్యవసాయ డివి జన్లోని పులివెందుల టౌన్‌లో ఉన్న గురు బాలాజీ రైతు డిపో దుకాణం పై నిన్నటి తనిఖీలు భాగంగా మంగళవారం కూడా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పురుగుమందులకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయనందున 1019150 రూపాయల విలువగల పురుగుమందులు, వాటి అమ్మకాలను నిలుపుదల చేశారు. అదే విధంగా విత్తనాలకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయ నందున 696 200 రూపాయల విత్తనాల అమ్మకపు నిలుపుదల చేశారు. అదేవిధంగా ఎరువుల దుకాణంలో కాలం చెల్లిన బయో ఫెర్టిలైజర్స్ ఆరు కేసులను గుర్తించి మండల వ్యవ సాయ అధికారి స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ సేల్స్ టాక్స్ గీతా వాణి, విజిలెన్స్ సిఐ శివన్న, విజిలెన్స్ వ్యవసాయ అధికారి లక్ష్మణ్ కుమార్, విజి లెన్స్ కానిస్టేబుల్ రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి పాల్గొన్నారు

# పేద కుటుంబానికి స్ఫూర్తి సంస్థ చేయూత



**డోన్ -సూర్య వాస్తవం :** కర్నూలు పట్టణంలో కల్లూరు శివారులో ఉండే లక్ష్మి అనే ఓ పేద మహిళా కుటుంబం పూట గడవడానికి కూడా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని అక్కడి స్ఫూర్తి శ్రేయోభిలాషుల ద్వారా తెలుసుకున్న స్ఫూర్తి సేవా సమితి వారు స్ఫూర్తి దాతల సహకారంతో మంగళవారం నాడు డోన్ నుంచి కర్నూలుకి వెళ్లి ఆ పేద మహిళా కుటుంబానికి ఒక బియ్యం పాకెట్, నెలకు సరిపడా కిరాణం సరుకులు, కొంత ఆర్థిక సాయం అందించి తమ సేవా తత్పరను చాటుకున్నారు. కష్టాల్లో ఉన్నటువంటి మా పరిస్థితిని చూసి మాకు సాయం అందించిన స్ఫూర్తి దాతలకు, స్ఫూర్తి సంస్థకు లక్ష్మి, ఆమె పిల్లలు ధన్యవాదములు తెలిపారు. పేదింటి మహిళా కుటుంబంకి సాయం అందించిన దాతలకు స్ఫూర్తి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు స్ఫూర్తి మధు, అంజి యాదవ్, కర్నూలు విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ నాయకుడు డివి.సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు




**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేంపల్లిలోని సుబ్బారెడ్డి మెడికల్ షాప్‌లో సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుబ్బారెడ్డి నిండు నూరేళ్లు మంచి రాజకీయ భవిష్యత్తుతో ఉండాలని భవిష్యత్తులో మరి నీ పుట్టినరోజు జరుపుకోవాలని ఆయన కుటుంబం ఆయి ఆరోగ్యాలతో ఉండాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏమి రెడ్డి కృష్ణారెడ్డి,మల్లంగి భాస్కర్ రెడ్డి, పోతిరెడ్డి శివ, పాములూరు మహబూబ్ బాషా, అమర్నాథ్ రెడ్డి, గండి ఆలయ మాజీ చైర్మన్ వెంకటరమణ,రామ గంగిరెడ్డి,నాగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# మందకృష్ణ మాదిగను కలిసిన కదిరి దండోరా నాయకులు

**కదిరి -సూర్య వాస్తవం :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ను ఆయన నివాసంలో కలిసిన కదిరి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో ముచ్చటించారు, జిల్లాలోని మాదిగ ఉపకులాల సమస్యలు, ఎమ్మార్పీఎస్, వారి సమస్యలను పరిష్కరించే విధంగా, రానున్న ఉద్యోగ, సామాజిక, న్యాయ, తదితర అంశాలపై చర్చించి ఉద్యమాలను మరింత బలోపేతం చేసే విధంగా ఉంచాలని చర్చించామని జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు పలక ఆంజనేయులు వెల్లడించారు ఈ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు సతీష్, కదిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ఎం ఎం విశ్వనాథ్, సీనియర్ నాయకులు కదిరి గుండ్రాళ్ళ నాగరాజు, జి శ్రీనాథ్ దండోరా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 11 నుంచి ఓటీటీలో 'మన శంకరవరప్రసాద్ గారు'



చిరంజీవి కథానాయకుడిగా సంక్రాంతి కానుకగా విడుదలైన 'మన శంకరవరం ప్రసాద్ గారు' సినిమా హిట్ టాక్‌ను అందుకుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా వచ్చిన విషయం తెలిసిందే. ఈనెల 11 నుంచి ఈ సినిమా ఓటీటీలోకి రానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఓటీటీ సంస్థ జీ5 ఓ వీడియోను సోషల్‌మీడియాలో షేర్ చేసింది.

ఓటీటీ వర్షన్‌లో తెలుగుతో పాటు హిందీ, మలయాళం, కన్నడ, తమిళ్, మరాఠిలో విడుదల కానుంది. చిరంజీవికి జోడీగా నయనతార నటించగా, వెంకటేష్ ముఖ్య పాత్ర చేసిన విషయం తెలిసిందే. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల ఈ సినిమాను నిర్మించారు.

# చెల్లి నిర్మాణంలో అన్న



నిహారిక నిర్మాణ సారథ్యంలో వరుణ్ తేజ్ ఓ సినిమా చేస్తున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' చిత్రంలో నటిస్తున్నారు. మేర్లపాక గాంధీ ఈ చిత్రానికి దర్శకుడు.

యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ ఏడాది వేసవిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా తర్వాత వరుణ్ రెండు చిత్రాలను చేస్తున్నారు. అందులో ఒకటి నిహారిక నిర్మించనున్నారని సమాచారం.

# 'మైకేల్' మళ్లీ వస్తున్నాడు





మైకేల్ జాక్సన్ బయోపిక్‌ను ప్రపంచానికి చూపించాలని ఆయన మేనల్లుడు జాఫర్ ముందుకొచ్చారు. తాజాగా ఆ మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు. 'మైకేల్' పేరుతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కిస్తున్నారు.

ఈ మూవీలో మైకేల్ జాక్సన్‌గా ఆయన మేనల్లుడు జాఫర్ కనిపించనున్నారు. ఆయన మరణించిన 16 ఏళ్ల తర్వాత ఈ మూవీ రానుంది. మైకేల్ బాల్యం నుంచి సూపర్‌స్టార్‌గా ఎదిగిన ప్రయాణాన్ని ఈ మూవీలో చూపించనున్నారు. ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రం వరల్డ్‌వైడ్ రూ. 10 వేల కోట్లు రాబట్టవచ్చని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆయనకు 400 కోట్లకు పైగానే ఫ్యాన్స్ ఉన్నారని అంచనా ఉంది.



# ఆ రికార్డు ఊరిస్తోంది!




ఐసిసి టి20 ప్రపంచకప్ చరిత్రలో ఏ జట్టూ టీమ్ ఇండియా తరహాలో హాట్ ఫేవరేట్‌గా బరిలో నిలువలేదు. ఇప్పటివరకు డిఫెండింగ్ చాంపియన్ ఎన్నడూ టైటిల్ నిలుపుకోలేదు, సొంతగడ్డపై ఆతిథ్య జట్టు టైటిల్ సాధించిన రికార్డు లేదు. ఈ రెండు రికార్డులు భారత్‌కు అందకుండా ఉండేందుకు అద్భుతాలు జరగాల్సిందే. కానీ టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఎన్నడూ ఊహించిన రీతిలో ముగియలేదు. దీంతో శనివారం నుంచి ఆరంభం కానున్న టీ20 ప్రపంచకప్ మహా సంగ్రామం సూర్యసేనకు ఓ సవాల్.

2024లో అమెరికా, కరీబియన్ దీవుల్లో భిన్న పరిస్థితుల్లో రాణించి టీ20 ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన టీమ్ ఇండియా.. 2026లో టైటిల్ నిలుపుకునేందుకు అంతకంటే గొప్పగా సిద్ధమవు తోంది. చివరగా 2023లో ద్వైపాక్షిక టీ20 సిరీస్ ఓడిన భారత్.. ఈ ఫార్మాట్‌లో 6.5 గెలుపోటముల శాతంతో తిరుగులేని జట్టుగా నిలిచింది. 2011 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌ను సొంతగడ్డపై ముద్దాడిన భారత్.. ఆతిథ్య జట్టు వరల్డ్‌కప్ విజేతగా నిలువటానికి నాంది పలికింది. అదే తరహాలో 2026 టీ20 ప్రపంచకప్‌లోనూ భారత్ చరిత్ర పునరావృతం చేస్తుందనే అంచనాలు ఉన్నాయి. ఈ నెల 7 నుంచి టీ20 ప్రపంచకప్ ఆరంభం కానుండగా.. టైటిల్ వేటలో 20 జట్లు పోటీపడుతున్నాయి.

**గ్రూప్-ఏలో భారత్ :** 20 జట్లు పోటీపడతున్న ప్రపంచకప్‌లో భారత్ గ్రూప్-ఏలో చోటుచేసుకుంది. యుఎస్‌ఏ, నమీబియా, పాకిస్తాన్, నెదర్లాండ్స్ సైతం గ్రూప్-ఏలో ఉన్నాయి. ఈ నెల 7న యుఎస్‌ఏతో ముంబయిలో టైటిల్ వేట షురూ చేయనున్న భారత్.. 12న ఢిల్లీలో నమీబియాతో, 15న కొలంబోలో పాకిస్తాన్‌తో, 18న అహ్మదాబాద్‌లో నెదర్లాండ్స్‌తో తలపడుతుంది. ప్రతి గ్రూప్‌లో ఐదు జట్లు ఉండగా.. ప్రతి గ్రూప్ నుంచి టాప్-2 జట్లు సూపర్ ఎయిట్‌కు అర్హత సాధిస్తాయి. సూపర్ ఎయిట్‌లో ప్రతి గ్రూప్‌లో నాలుగు జట్లు పోటీపడతాయి. ప్రతి గ్రూప్ నుంచి ఉత్తమ రెండు జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. మార్చి 8న ఫైనల్ జరుగుతుంది. గ్రూప్ దశ తర్వాత భారత్, పాకిస్తాన్ నేరుగా సెమీఫైనల్ లేదా ఫైనల్లోనే తలపడే అవకాశం ఉంది.

**భీకర లైనప్ :** భారత లైనప్ ఎంతో పటిష్టంగా ఉంది. శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్‌కు సైతం ఈ జట్టులో చోటు దక్కలేదు. బ్యాట్‌తో అభిషేక్ శర్మ, బంతితో వరుణ్ చక్రవర్తి భారత్‌కు కీలకం కానున్నారు. అభిషేక్ శర్మ కెరీర్ తొలి ప్రపంచకప్ ఆడనుండగా.. వరుణ్ చక్రవర్తి 2021లో ఆడినా ఆశించిన ప్రభావం చూపించలేదు. అభిషేక్, వరుణ్ చక్రవర్తి మెరిస్తే.. భారత్‌కు ఎదురుండదు. గత ప్రపంచకప్ నుంచి అభిషేక్ శర్మ 88 సిక్సర్లు బాదగా.. వరుణ్ చక్రవర్తి 57 వికెట్లు పడగొట్టాడు. టీ20 ప్రపంచకప్ షెడ్యూల్ భారత్‌కు మరో సవాల్. టైటిల్ నెగ్గేందుకు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, వెసిండీస్‌లలో కనీసం రెండు జట్లను వారం వ్యవధిలో మూడు భిన్న వేదికల్లో భారత్ ఓడించాలి. నాకౌట్ మ్యాచ్‌లను సైతం వారంలోనే నెగ్గాలి. ఫామ్‌తో పాటు ఫిట్‌నెస్ నిలుపుకోవటం క్రికెటర్లకు కీలకం. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ మెరుపులు భారత్‌కు అదనపు హంగులు తెచ్చాయి. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్‌లతో బ్యాటింగ్ లైనప్ భీకరంగా ఉంది. హార్దిక్ పాండ్య, శివం దూబె, అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ షోకు సిద్ధమవుతుండగా.. రింకు సింగ్ ఫినిషర్‌గా ఎక్స్ ఫ్యాక్టర్ పాత్ర పోషించనున్నాడు.

అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, హర్షిత్ రానా, వరుణ్ చక్రవర్తిలతో కూడిన బౌలింగ్ లైనప్ బలోపేంగా కనిపిస్తోంది. కుల్‌దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ ఎక్కువగా బెంచ్‌కు పరిమితం కానుండగా.. తుది జట్టులో చోటు కోసం ఇషాన్ కిషన్‌తో సంజు శాంసన్.. హర్షిత్ రానాతో అర్ష్‌దీప్ సింగ్ పోటీపడుతున్నారు.

## ఫైనల్‌కు ఢిల్లీ క్యాపిటల్స్

### - ఎలిమినేటర్‌లో గుజరాత్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలుపు




**వడోదర:** మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) ఫైనల్లోకి ఢిల్లీ క్యాపిటల్స్ ప్రవేశించింది. మంగళవారం జరిగిన ఎలిమినేటర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఏడు వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 168 పరుగులు చేయగా.. అనంతరం ఢిల్లీ జట్టు 15.4ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 169 పరుగులు చేసి గెలిచింది. ఢిల్లీ ఓపెనర్లు లీ(43), షెఫాలీ వర్మ(31), వోల్వార్ట్(32నాటౌట్), కెప్టెన్ రోడ్రిగ్స్(41) బ్యాటింగ్‌లో రాణించారు. అంతకుముందు ఢిల్లీ బౌలర్లు హెన్రీ(3/35), నందని శర్మ(2/44) దెబ్బకు గుజరాత్ జట్టు 168పరుగులకే పరిమితమైంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జెమీమా రోడ్రిగ్స్‌కు దక్కింది. దీంతో వరుసగా నాలుగో ఏడాది కూడా ఢిల్లీ ఫైనల్‌కు చేరింది. గురువారం జరిగే ఫైనల్లో ఢిల్లీ జట్టు బెంగళూరుతో తలపడనుంది. గత మూడు సీజన్‌లలోనూ ఢిల్లీ రన్నరప్‌కే పరిమితమైంది.

# మనకెవరు అడ్డం.. దొరికిన కాడికి దోచేద్దాం..

## - అవినీతి అక్రమాలకు నిలయం.. సమగ్ర శిక్ష కార్యాలయం..
## - రెగ్యులర్ ఏపీసీ లేకపోవడంతో కొందరు అధికారుల ఇష్టారాజ్యం





**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం :** దొరికిన కాడికి దోచుకుందాం.. ఇక్కడ మరొకరు ఎవరున్నారు.. అంతా మనమే రాజు మనమే.. మంత్రి మనమే.. వేసేయండి ఇంకెందుకు ఆలస్యం అంటూ శ్రీ సత్య సాయి జిల్లాలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో కొందరు కీలక హోదాలలో ఉన్న అధికారులు వ్యవహరిస్తున్న తీరు ఇప్పటికే సమగ్ర శిక్ష కార్యాలయంలో పాతుకుపోయి కోట్లాది రూపాయలను అక్రమ మార్గంలో సంపాదించారనే ఆరోపణలు బహిరంగంగా వినపడుతున్నాయి. విద్యార్థినిలు దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలని ఉద్దేశంతో వెచ్చిస్తున్న డబ్బుల్లో కూడా ఇక్కడి అధికారులు కొందరు కక్కుర్తి పడి ఆ మొత్తాన్ని దోచేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విటన్నిటి కారణంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని సమగ్ర శిక్ష కార్యాలయం అవినీతి అక్రమాలకు కేరాఫ్ గా మారి పోయిందనే చర్చ శ్రీ సత్య సాయి, అనంతపురం జిల్లాల వ్యాప్తంగా వ్యాపించింది. ఒక అధికారి అయితే కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష కార్యాలయంలో పాతుకుపోయి ఇక్కడే తిష్ట వేసుకుని ప్రభుత్వ సొమ్మును దోచేస్తున్నాడనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ప్రవేశపెట్టిన పథకాలు కూడా ఈ అధికారులు చేస్తున్న చేష్టల వల్ల అర్హులైన విద్యార్థినిల దరిచేరకపోగా ప్రభుత్వ ఆశయం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నీరు కారిపోతుందనే చెప్పవచ్చు. ప్రభుత్వ శాఖల న్నింటిలోనూ సమగ్ర శిక్ష శాఖ కూడా కీలకమైనదే ఈ శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినిలకు ప్రభుత్వం ఉన్నత విద్యతోపాటు మౌలిక వసతులు వైద్యం అనేక సౌకర్యాలను కల్పిస్తూ ప్రత్యేకంగా కోట్లాది రూపాయల నిధులను ప్రతి ఏటా ఖర్చు చేస్తోంది. అయితే ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పనిచేయాల్సిన సంబంధిత శాఖ మాత్రం ఇందుకు భిన్నంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారనే భావన వ్యక్తమవుతోంది. గతంలో ఇక్కడ ఏపీసీగా విధులు నిర్వహించిన దేవరాజుపై కూడ అనేక అవినీతి ఆరోపణలు ఉండడంతో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆయనను విధుల నుంచి తప్పించి మాతృ సంస్థకు సరెండర్ చేశారు. ఆయన జిల్లావ్యాప్తంగా ఉన్న కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపాళ్ల నుంచి అధిక మొత్తంలో డబ్బులను వసూలు చేశారని ఆరోపణలు కూడా ఉన్నాయి. తాను ఇప్పటికే సుమారు కోటి రూపాయలకు పైగా వసూలు చేసుకున్నానని ఆయనకు దగ్గరగా ఉన్న కొందరు సన్నిహితులతో చెప్పినట్లు కూడా తెలుస్తోంది. తమ పై అధికారి ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ప్పుడు ఇంక తామెందుకు నిజాయితీగా ఉండాలి అంటూ ఈ కార్యాలయం లోని కొందరు అధికారులు కూడా అదే దారే పట్టారు. సమగ్ర శిక్ష ఏపీ సీఎం డీఈవో కృష్ణప్పకు జిల్లా కలెక్టర్ అదనపు బాధ్యతలు ఇవ్వడంతో ఆయన ఈ శాఖకు కనీసం న్యాయం చేయలేకపోతున్నారు. ఇప్పటికే తాను ధర్మవరం డిప్యూటీ డిఈఓ గా ఉన్నానని.. దానికి తోడు డీఈవో, నల్లమాడ నోడల్ ఆఫీసర్ హోదాలు ఉన్నాయని అంటున్నారు. వీటన్నిటికీ మించి సమగ్ర శిక్ష ఏపీసీగా ఇవ్వడంతో నేను ఎక్కడ న్యాయం చేయలేక పోతున్నానంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర శిక్ష శాఖపై కనీసం అవగాహన లేని అధికారికి ఏపీసి హోదాను జిల్లా కలెక్టర్ కల్పించడంతో కనీసం ఆయన ఆ కార్యాలయం వైపు తొక్కి తొంగిచూసే సమయం కూడా లేకుండా పోతోంది. వీటన్నిటిని ఆసరాగా చేసుకున్న కొందరు అధికారులు విధులకు డుమ్మా కొట్టడం మరికొందరు క్యాంపుల పేరుతో విధులకు రాకుండా పోవడం మరొకరు అసోసియేషన్ సమావేశాల పేరుతో విధులకు గైర్హాజరు కావడం జరుగుతోంది. వీటన్నిటి పైన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ దృష్టి సారిస్తే తప్ప ఈ శాఖ గాడిన పడేటట్టు లేదనే భావన ప్రజల నుంచి వ్యక్తమవుతోంది.

# ప్రజలే తిరగబడే రోజులు దగ్గర్లో ఉన్నాయి

## - పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ




**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం:** కూటమి నేతల అరాచకాలు, టీడీపీ నాయకుల దౌర్జన్యం ఇలాగే కొన సాగితే ప్రజలే తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ హెచ్చరించారు. కల్తీ నెయ్యి అంశంపై సిట్ చార్జిషీట్‌లో ఉన్న వాస్తవాలకు పూర్తిగా విరుద్ధంగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి గార్ల ఫొటోలతో తప్పుడు, అపవాదులు కలిగించే పోస్టర్లను ఏర్పాటు చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించేలా ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలను వెంటనే గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పత్తికొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ శ్రేణులు పత్తికొండ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ జయన్నకి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ లడ్డూ వివాదాన్ని డైవర్షన్ చేయాలనే దురుద్దేశంతోనే టీడీపీ గూండాలు, కూటమి నాయకులు దిగజారిన రాజకీయాలకు పాల్పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఒక బీసీ నాయకుడు అయిన మాజీ మంత్రి జోగి రమేష్, కాపు నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇళ్లపై దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థపై నేరుగా దాడి చేయడమేనన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కూటమి ప్రభుత్వం ఇలాంటి పనులు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రుల ఇళ్లపై దాడులకు పాల్పడిన దుండగులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరి జనులు, ఉన్నత అధికారులతో ప్రత్యేకమైన సమీక్షా సమావేశం




**గుత్తి- సూర్య వాస్తవం :** గుత్తి మండలం ఎర్రగుడి గ్రామంలో గిరిజనులు మరియు ఉన్నత అధికారులతో ప్రత్యేక మైన సమీక్షా సమావేశం ఏ ర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనస భ్యులు గుమ్మనూరు జయ రాం, లేబర్ కార్పొరేషన్ చైర్మన్ వెంకట శివుడు యాదవ్, పత్తి కొండ డీస్పీ బోయగడ్డ వెంకట రామయ్య, గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటప తి, జిల్లా గిరిజన సంక్షేమ అధి కారి శ్రీనివాసరావు, ఆర్డిఓ, డీ స్పీ, తహసిల్దార్, ఎంపీడీఓ వివిధ శాఖ అధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొనడం జరి గింది. ఈ కార్యక్రమంలో ముం దుగా ఎర్రగుడి గ్రామ గిరిజను లు కమిషన్ సభ్యులైనటు వం టి వెంకటప్పని ఘనంగా స్వా గతించి సత్కరించడం జరిగిం ది. తరువాత ఉన్నత అధికా రులతో సమీక్షా సమావేశం ని ర్వహిస్తూ స్థానిక గిరిజనులతో వివిధ సమస్యల మీద వినతి పత్రాలు స్వీకరిస్తూ వారి సమ స్యల మీద ఉన్నత అధికారు లతో చర్చించడం జరిగింది. గి రిజన సమస్యలను అధికారు లు నిర్లక్ష్యం వహిస్తే సహించ బోమని అధికారులకు తెలి యజేయడమైనది. అధికారు లు తమ పరిధిలో ఉన్నటు వంటి గిరిజన గ్రామాలలో పర్యటించి వారి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో అధికారుల మీద శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది. ఈ కా ర్యక్రమం తరువాత సన్స్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మరి యు జగదాంబ అమ్మవారిని దర్శించుకుని స్థానికంగా ఉన్న గిరిజన గురుకుల పాఠశాల మరియు కళాశాలను సంద ర్శించి విద్యార్థులతో చర్చిస్తూ వారి సమస్యలను తెలుసుకో వడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ మరి యు బోధన బోధనేతర సిబ్బం ది మరియు గిరిజన నాయకు లు టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షు లు చంద్రప్ప, ఉపాధ్యక్షులు ర వీందర్ నాయక్, బి జి ఎస్ రా ష్ట్ర అధ్యక్షులు మహేష్ నాయ క్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వీరాంజి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.



# ఎస్సై వెంకటేశ్వర్లు పదవి విరమణ

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా సన్మానం

**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ పి.జగదీష్ అనంతపురం ముడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన సి. వెంకటేశ్వర్లును మంగళవారం నాడు ఘనంగా సన్మానం చేశారు. 15-07-1989న పోలీస్ శాఖలో సేవలు ప్రారంభించిన వెంకటేశ్వర్లు 2010లో హెడ్ కానిస్టేబుల్‌గా...2014లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌గా... 2020లో సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతులు పొందుతూ దాదాపు 35 సంవత్సరాల పాటు క్రమశిక్షణ, అంకితభావంతో పోలీస్ శాఖకు విశిష్ట సేవలు అందించారు. తన సేవా కాలంలో ఉత్తమ పనితీరుకు గాను 20 +ూజులు, 10 నగదు బహుమతులు పొందారు. ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని ప్రశంసించారు. డిపిఓ లోని తన ఛేంబర్లో జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఎస్సై వెంకటేశ్వర్లను శాలువాతో సన్మానించి... జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమం లో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంతేశ్వరరెడ్డి, త్రీటౌన్ సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ , ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె బుక్ విడుదల

## - కేంద్ర కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా సమరానికి సన్నాహాలు
## -- సీఐటీయూ నేతల హెచ్చరిక




**నాయుడుపేట –సూర్య వాస్తవం :** ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు సంబంధించి ప్రచార బుక్‌ను నాయుడుపేటలోని సీఐటీయూ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. లక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని విమర్శించారు. వేతన కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తి భద్రత--ఆరోగ్య-- పని పరిస్థితుల కోడ్‌లుగా వీటిని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా, కార్మికులకు మేలు చేసే నిబంధనలను పక్కనపెట్టి, యాజమాన్యాలు, కాంట్రాక్టర్లు, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోందని ఆరోపించారు. ఈ నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి కె. విజయమ్మ మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా జీతాలు సకాలంలో అందకపోయినా మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాలల్లోని చిన్నారులను తమ పిల్లలుగానే భావించి సేవలందిస్తున్నారని చెప్పారు. అలాంటి కార్మికుల జీవితాలను దెబ్బతీసేలా మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని వెంటనే విరమించుకోకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శివకవి ముకుంద, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు వాణేమ్మ, వెంకటేశ్వర్లు, రజియా, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్లాట్ల సమస్యను పరిష్కరించిన కోటి నాయుడు



**రాపూరు–సూర్య వాస్తవం :** మద్దెల మడుగు సెంటర్ పేదల కోసం కేటాయించిన ప్లాట్ల సమస్య టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఏదోటి కోటి నాయుడు చొరవతో, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ యుద్ధ ప్రాతిపదికన స్పందించారు. మద్దుల మడుగు సెంటర్‌లో పేదల ప్లాట్ల ఆక్రమణ విషయం తెలియగానే, తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను , స్థానిక నాయకత్వాన్ని ఆదేశించారు.

**జేసీబీలతో రంగంలోకి దిగిన కోటి నాయుడు**

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్షుడు కోటి నాయుడు వెంటనే రంగంలోకి దిగారు. ఆక్రమణలను జేసీబీలతో తొలగించి, ప్లాట్ల చదును పనులను వెంటనే ప్రారంభించారు. పేదలకు దక్కాల్సిన న్యాయం జరగడంలో జాప్యం ఉండకూడదన్న ఉద్దేశంతో పనులు వేగవంతం చేశారు.

**ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హెచ్చరిక**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఆక్రమణదారులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. పేదల కోసం కేటాయించిన స్థలాలను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు. అది ఎవరైనా సరే, పేదల పొట్టకొట్టాలని చూస్తే కఠిన చర్యలు తప్పవు. పేదలకు న్యాయం చేయడమే మా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం.

**కార్మికుల కృతజ్ఞతలు**

ఏళ్ల తరబడి ఇబ్బంది పెడుతున్న ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, దగ్గరుండి పరిష్కారం చూపిన కోటి నాయుడు కి మరియు పేదలకు అండగా నిలిచి తక్షణ న్యాయం చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కిస్థానిక కార్మికులు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గుత్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



**గుత్తి –సూర్య వాస్తవం:** గుత్తిలో ప్రభుత్వ డిగ్రీ, ఇంజినీ రింగ్ కళాశాలకు ఏర్పాటు చే యాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉ పాధ్యక్షుడు నరసింహ యాద వ్, నియోజకవర్గ కార్యదర్శి వెంకట నాయక్ డిమాండ్ చే శారు. గుత్తిలోని శ్రీ సాయి జూ నియర్ కళాశాలలో మంగళ వారం ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అ ధ్యక్షుడిగా యుగంధర్, కార్య దర్శిగా గౌతం, కోశాధికారిగా జస్వంత్ ఎన్నిక య్యారు. వారు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందు లుపడు తున్నారన్నారు.

# నాకు ప్రాణహాని ఉంది... రక్షణ కల్పించండి"

- వైసీపీ నేత సత్యనారాయణ రెడ్డి
- అధికార యంత్రాంగం వెంటనే స్పందించి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి
- నాకు ఏదైనా జరిగితే అధికారులదే బాధ్యత"
- అవినీతి బయటపెట్టినందుకే బెదిరింపులా?
- రక్షణ కల్పించాలంటూ చేతులెత్తి వేడుకున్న వైసీపీ నేత
- పోలీసు-రాజకీయ నేతలపై తీవ్రమైన ఆరోపణలు
- డీఐజీ, ఐజీ, ఎస్పీ, డీఎస్పీ, సీఐ, నాయుడుపేట ఎస్ఐతో పాటు విజిలెన్స్ డీఐజీ, విజిలెన్స్ ఎస్పీ, విజిలెన్స్ సీఐలకు వినతులు



**పెళ్లకూరు – సూర్య వాస్తవం :**
అవినీతిని బయటపెట్టినందుకే తన ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని, అధికార యంత్రాంగం వెంటనే స్పందించి రక్షణ కల్పించకపోతే తీవ్ర పరిణామాలకు బాధ్యత వారిదేనని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలో చోటుచేసుకుంటున్న పోలీసు--రాజకీయ అవినీతి వ్యవ హారాలను ప్రశ్నించి ఏసీబీకి ఫిర్యాదు చేయడమే తనపై కక్ష సాధింపుకు కారణ మైందని, ఈ క్రమంలో తనను మానసికంగా, ఆర్థికంగా కుంగదీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. తనకు, తన కుటుంబానికి, తన ఆస్తులకు తీవ్ర ప్రాణహానీ ఉందని పేర్కొంటూ, చట్టపరంగా పూర్తి రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం చిల్లకూరులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అవినీతికి పాల్పడుతున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబీతో పాటు హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ రాజును ఏసీబీ అధికారుల సహకారంతో పట్టించానని తెలిపారు. ఈ ఘటన తర్వాత నుంచి టీడీపీకి చెందిన రఫీ, రాజేంద్రలు తనపై వ్యక్తిగత దాడులు చేస్తూ, విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి దుర్భాషలాడుతున్నారని ఆరోపించారు. ఈ దాడులు కేవలం మాటల వరకే పరిమితం కాలేదని, తన భద్రతపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో సీఐ బాబీతో కలిసి కొంతమంది రాజకీయ నాయకులు నాయుడు పేట పట్టణంలో అక్రమంగా డబ్బులు వసూలు చేసి ముగ్గురు పంచుకునేవారని ఆరోపించారు. ఈ అక్రమ వ్యవహారాన్ని ప్రశ్నించి ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో తనపై కక్ష సాధింపు చర్యలు మొదలయ్యాయని తెలిపారు. తనపై తప్పుడు ప్రచారం, బెదిరింపులు, మానసిక వేధింపులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సీఐ బాబీ, రఫీ, రాజేంద్రల వల్ల తనకు తీవ్రమైన ప్రాణహానీ ఉందని, వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

తన నివాసానికి, కుటుంబ సభ్యులకు, ఆస్తులకు సంపూర్ణ భద్రత కల్పించాలని, తనకు కనీసం ఇద్దరు గన్‌మన్‌లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై డీఐజీ, ఐజీ, ఎస్పీ, డీఎస్పీ, సీఐ, నాయుడుపేట ఎస్సైతో పాటు విజిలెన్స్ డీఐజీ, విజిలెన్స్ ఎస్పీ, విజిలెన్స్ సీఐలకు వినతులు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కూడా నేరుగా కోరుతున్నానని వెల్లడించారు. తన విజ్ఞప్తులకు స్పందించకపోతే న్యాయపరమైన పోరాటానికి సిద్ధమని కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఒకవేళ తనకు ఏదైనా అనర్థం జరిగితే దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానిదేనని, ముఖ్యం గా ముఖ్యమంత్రి, హోం మంత్రి దీనికి జవాబుదారులని ఆయన తీవ్రంగా వ్యాఖ్యా నించారు. తనకు న్యాయం జరగకపోతే హైకోర్టును ఆశ్రయిస్తానని ఆయన వెల్లడించారు.

# ఆకతాయి బైక్ రైడర్స్

- చొక్కాలు విప్పి బైక్ నడుపుతూ హల్చల్
- పోలీసులు మమ్మల్ని ఏమి చేయలేరంటూ అహంకారపూరిత వాక్యలు
- పోలీసులు తమదైన శైలిలో సమాధానం
- మైనర్లకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :**
జిల్లాలో మైనర్ డ్రైవింగ్‌పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు.మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించినా కొందరిలో మార్పురావడంలేదు. మైనర్లు వాహనాలు నడపడంవల్ల వారితోపాటు ఎదుటి వ్యక్తులకు సైతం హాని జరుగుతున్నది.అయిన కొందరిలో మార్పు రావడం లేదు....పోలీసులు మమ్మల్ని ఏమీ చేయలేరు' అంటూ విర్రవీగిన ఆ యువకులకు పోలీసులు తమదైన శైలిలో బుద్ధి చెప్పారు. వివరాల్లోకి వెళితే...... అనంతపురం జాతీయ రహదారిపై కొందరు యువకులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఒకే బైక్‌పై ముగ్గురు యువకులు ట్రిపుల్ రైడింగ్ ఎక్కడమే కాకుండా, ఓ వ్యక్తి చొక్కా విప్పి అర్ధనగ్నంగా విన్యాసాలు చేస్తూ వాహనదారులను భయాందోళనకు గురిచేశారు.వీరి ప్రవర్తనను గమనించిన మరో వాహనదారుడు ఇదేమిటని ప్రశ్నించగా.. నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించారు. 'పోలీసులు మమ్మల్ని ఏమీ చేయలేరు' అంటూ అహంకారపూరిత వ్యాఖ్యలు చేశారు. తాము మైనర్లమని, చట్టం తమను ఏమీ చేయదనే ధీమా వారి మాటల్లో స్పష్టంగా కనిపించింది. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వైరల్ వీడియో ఆధారంగా స్పందించిన పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానంతో బైక్ నంబర్‌ను గుర్తించారు. వెంటనే గాలింపు చర్యలు చేపట్టి ఆ ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు మైనర్లుగా తేలారు.

వారి తల్లిదండ్రులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవని, ఒకవేళ రోడ్డు ప్రమాదాలు జరిగితే వాహన యజమానులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.







# కలెక్టర్ సారూ... అర్ధరాత్రి బయటకు పొమ్మంటే ఎక్కడికెళ్లాలి.?

- ఆసుపత్రిలో రోగుల అటెండర్ లను పడుకోనివ్వడం లేదు..
- బయటకు వెళ్లాలని ఓ హెడ్‌నర్స్ గెంటిస్తోంది..
- పాకెట్లో పైసా లేనోళ్లు ప్రభుత్వ ఆసుపత్రిని నమ్ముకువస్తే ఇలానా ఏడిపించేది..?
- ఇది ధర్మాసుపత్రా లేక అధర్మ ఆసుపత్రా..? మీరే చెప్పండి సారు...



**మదనపల్లి – సూర్య వాస్తవం :**
అన్నమయ్య జిల్లా, మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి వేళ రోగులు, అటెండర్లు ఎవరూ పడుకోకూడదని బయటకు వెళ్లమని డ్యూటీ హెడ్ నర్స్ గెంటేస్తోందని రోగుల అటెండర్లు కన్నీటి పర్వంతమయ్యారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ మండలాల నుంచి ప్రసవ నొప్పులతో బాధపడుతున్న మహిళలు మంగళవారం వైద్యం పొందేందుకు వచ్చారు. వార్డుల్లో మహిళలను అడ్మిట్ చేసుకుని వారి అటెండ్లను ఆసుపత్రి వరండాలో పడుకుంటే ఇక్కడ పడుకో వద్దని రాత్రి 11 గంటలకు బయటకు గెంటేయడంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. గత నెల ఓమహిళను ఆసుపత్రి వరండాలో పడుకొనేకుండా బయటకు గెంటేయడంతో ఆమె ఆరు బయట పడుకుని చలికి తట్టుకోలేక ప్రాణాలు విడచిన ఘటన జరిగి నెల కూడా తిరగకే మళ్ళీ జిల్లా ఆస్పత్రిలో అటెండర్లు పడుకో కూడదని హెడ్ నర్స్ మంగళవారం రాత్రి హుకుం జరిచేయడం వివాదానికి దారి తీసింది... ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ స్పందించి అమాయకుల ప్రణాలతో చెలగాటం ఆడుతున్న హెడ్ నర్స్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

# హైడ్రోజన్ టెక్నాలజీ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

- ఎస్ఆర్ఎం ఈడి నారాయణరావు
- 2029 నాటికి రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు : నెడ్‌క్యాప్ ఎమ్‌డి

**అమరావతి – సూర్య వాస్తవం :**
రాష్ట్రంలో హైడ్రోజన్ టెక్నాలజీ కోసం ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారాయణరావు తెలిపారు. ఎపిలో హైడ్రోజన్ ఎనర్జీ హబ్ ఏర్పాటులో భాగంగా నోడల్ ఏజెన్సీగా ఉన్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ-ఎపి జాయింట్ వెంచర్ సంస్థ జెకె శ్రీవాస్తవ హెన్‌ఫ్రా మధ్య మంగళవారం విజయవాడలో ఎంఓయు జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం ఈడి నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు కానున్న గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. యూనివర్సిటీలో ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా స్వదేశీ సాంకేతికతతో ఎలక్ట్రోలైజర్ల తయారీ, హైడ్రోజన్ నిల్వ సామర్థ్యం పెంపు, హైడ్రోజన్ ఆధారిత విమానాల కోసం రిఫ్యూయలింగ్ వంటి అంశాలపై పరిశోధనలు జరుగుతాయని అన్నారు. 18న మూలపేట భారీ ప్రాజెక్టును శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. దీనికోసం 282 ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. నెడ్‌క్యాప్ ఎమ్‌డి ఎం.కమలాకర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా 2029-30 నాటికి రూ.7.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని 10 లక్షల మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. యూనివర్సిటీ విసి సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా ఎఐ, క్వాంటం కంప్యూటింగ్, హైడ్రోజన్ టెక్నాలజీని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జెకె శ్రీవాస్తవ ఇన్‌ఫ్రా ఛైర్మన్ శ్రీవాస్తవ మాట్లాడుతూ హైడ్రోజన్ రంగంలో 27 ఏళ్ల అనుభవంతో ఈఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంకజ్ శ్రీవాస్తవ, ఆర్థర్ కోలాకోవస్కీ, పావల్ ట్రోజనోవస్కీ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ పార్థసారథి తదితరులు పాల్గన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )